మానేరు జనత®
తెలుగు దినపత్రిక ఇది జనం గొంతుక
28.5.2026 గురువారం Thursday | సంపుటి (Volume): 11 సంచిక (Issue) : 30 | పేజీలు : 8 Pages : 8 | వెల : 2 | Published from : Karimnagar

## ఎలిమినేటర్‌లో రాజస్థాన్ గెలుపు



ఇదే మా ఆహ్వానం
ప్రజలు, ప్రభుత్వానికి మధ్య వారధి మీడియా
ప్రజా సమస్యలను వెలికితీసి..
వాటి పరిష్కారానికి పునాది వేసేది మీడియా
మీ సమస్య ఏదైనా మీ తరుపున నిలబడి
అటు అధికారులను గానీ,ఇటు రాజకీయ నాయకులను గానీ
నిలదీస్తూ, నిజాన్ని నిగ్గు తేలుస్తుంది జనతా..
రండి..మీ కలాన్ని కదపండి..
మీ గళాన్ని వినిపించండి.
అందరం కలిసికట్టుగా..
"జనతా"తో కలిసి ప్రజా సమస్యలపై పోరాడుదాం..!!
మొక్కవోని దీక్షతో పని చేద్దాం.. తగ్గేదేలే..!
జనం కోసం "జనతా"..
సంప్రదించాల్సిన మొబైల్ నంబర్.. 7989867251
- ఎడిటర్



# కల్లాల వద్ద రైతుల దుస్థితి



## పంటల కొనుగోలు లేక దీనావస్థ

వారిని వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలి
బీఆర్ఎస్ శ్రేణులు రైతులకు అండగా నిలవాలి
పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు

రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న అకాల వర్షాలు, ఈదురు గాలుల కారణంగా అనేక వ్యవసాయ మార్కెట్ యార్డులు, కొనుగోలు కేంద్రాల్లో ఆరబోసిన వరి, మొక్కజొన్న తదితర పంటలు తీవ్రంగా దెబ్బతినడం అత్యంత బాధాకరమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ తారక రామారావు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ, రైతాంగానికి అండగా ఉండాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ ఆపత్కాలంలో రైతన్నలకు భరోసా ఇవ్వాలని పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు.

వివరాలు 2లో..

# అకాల వర్షంతో చల్లబడ్డ వాతావరణం

పలు జిల్లాల్లో ఉరుములు, ఈదురుగాలుల వర్షం
కల్లాల్లో తడిసిన ధాన్యంతో రైతుల ఆందోళన
తక్షణమే ధాన్యం కొనుగోళ్లు చేయాలని డిమాండ్



భానుడి భగభగలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న రాష్ట్ర ప్రజలకు భారీ వర్షంఎండల నుంచి ఉపశమనం కలిగించినా, అన్నదాతలక మాత్రం కన్నీరు మిగిల్చింది. మంగళవారం అర్ధరాత్రి నుంచి తెలంగాణలోని పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. అకాల వర్షాలకు పలు కొనుగోలు కేంద్లా ధాన్యం తడిసిపోయింది. పలుచోట్ల చెట్లు విరిగిపోయాయి రవాణాకు అంతరాయం ఏర్పడింది. సంగారెడ్డిలో విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో స్థానికులు ఇబ్బంది పడ్డారు.

# త్వరలో ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ

ఇప్పటికే సుమారు లక్ష ఇళ్ల నిర్మాణం పూర్తి
జీహెచ్ఎంసీ పరిధిలో 18వేల ఇళ్లు మంజూరు
కేటీఆర్ సవాల్‌పైనా మరోమారు ఘాటు విమర్శలు
మీడియా సమావేశంలో మంత్రి పొంగులేటి



రాష్ట్రవ్యాప్తంగా త్వరలో ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ కార్యక్రమం చేపడతామని తెలంగాణ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఇప్పటికే సుమారు లక్ష ఇళ్ల నిర్మాణం పూర్తయిందని చెప్పారు. జూన్ చివరి నాటికి మరో లక్ష పూర్తవుతాయన్నారు. జీహెచ్ఎంసీ పరిధిలో 18వేల ఇళ్లు మంజూరు చేశామని మంత్రి వివరించారు. సచివాలయంలో సహచర మంత్రులు పొన్నం ప్రభాకర్, అజహరుద్దీన్‌తో కలిసి పొంగులేటి మీడియా సమావేశం నిర్వహించారు.



# రణరంగంగా మారిన గాంధీభవన్

మంత్రుల సమక్షంలోనే నేతల బాహాబాహీ

హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ సమావేశంలో ఘర్షణ చోటుచేసుకుంది. గాంధీభవన్‌లో మంత్రులు పొన్నం ప్రభాకర్, అజహరుద్దీన్, వీహెచ్, ఎమ్మెల్సీలు బల్మూరి, అద్దంకి దయాకర్‌ల సమక్షంలోనే నేతలు ఫిరోజ్‌ఖాన్, ఉస్మాన్ అల్ హజీ బాహాబాహీకి దిగారు.

# పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ

అప్రమత్తంగా ఉండాలని అధికారులకు ఆదేశం
ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలన్న రేవంత్



వాతావరణ శాఖ పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసిన నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తమైంది. ఈ క్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో భారీ వర్షాలు, బలమైన ఈదురుగాలులపై అలర్ట్‌గా ఉండాలని దిశానిర్దేశం చేశారు.



# మాజీ సీఎం విజయన్ ఇంటివద్ద ఉద్రిక్తత

ఈడీ అధికారుల కారుపై రాళ్లదాడి
దాడిలో ధ్వంసం అయిన కారు అద్దాలు
అధికారులకు తృటిలో తప్పిన ప్రమాదం

# ప్రధాని మోడీతో తమిళనాడు సీఎం విజయ్ భేటీ

రాష్ట్ర అభివృద్ధికి సంబంధించి ప్రధానికి సీఎం వినతి
పలు అంశాలపై ప్రకటన విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వం



తమిళనాడు ముఖ్యమంత్రి సి.జోసేఫ్ విజయ్ ఢిల్లీలో తొలిసారి జరుపుతున్న అధికారిక పర్యటనలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీని సేవతీర్థ్‌లో బుధవారంనాడు కలుసు కున్నారు. ఉభయులూ 25 నిమిషాల సేపు సమావేశమయ్యారు. తమిళనాడు సీఎం విజయ్ బుధవారం ప్రధాని మోదీతో భేటీలో పలు అంశాలు చర్చించారని సమాచారం.

# పోలీస్ కస్టడీకి బండి భగీరథ్

సీన్ రీ కన్‌స్ట్రక్షన్ కోసం మొయినాబాద్‌కు తరలింపు



# ఉగాండా మహిళలో ఎబోలా లక్షణాలు

బెంగళూరుకు చేరుకున్న వెంటనే పరీక్షలు
ఆస్పత్రిలో వైద్యుల పర్యవేక్షణలో చికిత్స

.. వివరాలు 3లో

# కర్నాటకలో మారుతున్న సమీకరణాలు



సిద్ధరామయ్యను తప్పకోవాలని అధిష్టానం సూచన
నేడు గవర్నర్ అపాయింట్‌మెంట్ కోరినట్లు సమాచారం
30న డికె శివకుమార్ ప్రమాణం చేస్తారన్న ప్రచారం
సిద్ధరామయ్యను రాజ్యసభకు పంపాలని అధిష్టానం నిర్ణయం

# సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అదనపు పని వేళలు

## రద్దీని తట్టుకునేందుకు ప్రభుత్వం చర్యలు

**హైదరాబాద్,మే27 :** రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో పెరుగుతున్న రద్దీని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. మే 29 నుంచి జూన్ 3 వరకు అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అదనపు పని వేళలు అమలు చేయనున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఉదయం 9:30 గంటల నుంచి రాత్రి 7:30 గంటల వరకు రిజిస్ట్రేషన్ సేవలు అందుబాటులో ఉంటాయని వెల్లడించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా స్లాట్ బుకింగ్‌ల సంఖ్యను కూడా పెంచాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అవసరమైతే మరికొన్ని రోజులు కూడా అదనపు సేవలు కొనసాగించే అవకాశం ఉందని మంత్రి తెలిపారు. రిజిస్ట్రేషన్ పక్రియలో వేగం, పారదర్శకత పెంచడంపై ప్రభుత్వం దృష్టి పెట్టిందన్నారు. అలాగే తహసీల్దార్ కార్యాలయాలతో సమన్వయం పెంచి, ప్రజలకు వేగవంతమైన సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు. ప్రజల సౌకర్యమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు.

# పోలీస్ కస్టడీకి బండి భగీరథ్

## సీన్ రీ కన్‌స్ట్రక్షన్ కోసం మొయినాబాద్‌కు తరలింపు



**హైదరాబాద్,మే27 :** పోక్స్ కేసులో నిందితుడు బండి భగీరథ్‌ను బుధవారం పేట్ బషీరాబాద్ పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు. అనంతరం అతడిని మొయినాబాద్‌లోని అరణ్య ఫామ్‌హౌస్‌కు తరలించారు. సీన్ రీకన్‌స్ట్రక్షన్ కోసం భగీరథ్‌ను పోలీసులు ఈ ఫామ్‌హౌస్‌కు తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. మరోవైపు భగీరథ్‌ను మూడు రోజులపాటు ప్రశ్నించేందుకు పోలీసులకు కోర్టు అనుమతి ఇచ్చింది. పోక్సో కేసులో అరెస్టయిన బండి భగీరథ్ చంచల్‌గూడ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న సంగతి తెలిసిందే. అతడిని కస్టడీకి కోరుతూ మేడ్చల్ మల్కాజ్‌గిరి కోర్టులో పోలీసులు పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన కోర్టు.. బండి భగీరథ్‌ను మూడు రోజుల పాటు పోలీసుల కస్టడీకి ఇస్తూ ఆదేశాలు జారీ చేసింది.దీంతో బండి భగీరథ్‌ను చంచల్‌గూడ జైలు నుంచి పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌కు పోలీసులు తరలించారు. అతడిని మూడు రోజుల పాటు పోలీసులు విచారించనున్నారు. బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించడమే కాకుండా.. ఆమెపై అత్యాచారం చేశాడనే ఆరోపణలు బండి భగీరథ్‌పై వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో మే 16వ తేదీన అతడిని పేట్ బషీరాబాద్ పోలీసులు అరెస్ట్ చేశారు. బండి భగీరథ్ నుంచి మరిన్ని ఆధారాలు సేకరించాల్సి ఉందని.. వారం రోజుల పాటు అతడిని తమ కస్టడీకి ఇవ్వాలని కోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌లో పోలీసులు స్పష్టం చేశారు. కానీ కోర్టు మాత్రం భగీరథ్‌ను మూడు రోజుల వరకే పోలీసుల కస్టడీకి అనుమతి ఇచ్చింది.

# కొనసాగుతున్న సరస్వతీ పుష్కరాలు

## వివిధ ప్రాంతాల నుంచి తరలివస్తున్న భక్తులు

**కాళేశ్వరం,మే27 :** కాళేశ్వరంలో జరుగుతున్న సరస్వతి అంత్య పుష్కరాలకు భక్తులు పోటెత్తుతున్నారు. పుష్కరఘాట్‌ల వద్ద తెల్లవారు జాము నుంచే భక్తులు భారీ సంఖ్యలో చేరుకుని పవిత్ర స్నానాలు ఆచరించారు. వేద మంత్రోచ్ఛరణలు, హారతులు, ఆధ్యాత్మిక కార్యక్రమాలతో కాళేశ్వర క్షేత్రం మార్మోగుతోంది. ఈ నెల 21న ప్రారంభం అయిన పుష్కరాల్లో భక్తులు వివిధ ప్రాంతాల న ఉంచి వచ్చి నదీ స్నానం ఆరిస్తున్నారు. ఈ పుష్కర పుణ్య స్నానాలకు తెలంగాణ రాష్ట్రంలోని నలుమూలల నుంచే కాకుండా మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, ఆంధ్రప్రదేశ్ నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరై మొక్కులు చెల్లించుకున్నారు. హంపి పీఠాధిపతి శ్రీ విద్యారణ్య భారతి మహాస్వామి హాజరై పుష్కరఘాట్ వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి పుష్కర స్నానం ఆచరించారు. అనంతరం భక్తులకు ఆశీర్వచనాలు అందించి, పుష్కరాల ఆధ్యాత్మిక ప్రాముఖ్యతను గురిం చి వివరించారు. అలాగే దేవాదాయ కమిషనర్ హనుమంతరావు హాజరై పుష్కర స్నానం ఆచరించి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. వీరికి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పూర్ణకుంభ స్వాగతం పలికారు. పుష్కరాల సందర్భంగా శ్రీకాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయంలో సకల ఐశ్వర్య ప్రాసస్థ్యం దుర్గ సూక్త హోమం అత్యంత వైభవంగా జరిగింది. పండితులు వేద మంత్రాల నడుమ హోమ క్రతువులను నిర్వహించగా పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని పూర్ణాహుతి సమర్పించారు. ఆర్టీసీ సంస్థ సరస్వతి పుష్కరాలకు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసింది. పుష్కరఘాట్ వద్ద ఏర్పాటు చేసిన బాహుబలి సెట్టింగ్‌ను చూసి మురిసిపో యిన భక్తులు సెల్ఫీలు దిగుతూ సందడి చేస్తున్నారు. సరస్వతి పుష్కరఘాట్ వద్ద ఏర్పాటు చేసిన సరస్వతి మాత, శివుని విగ్రహాలు భక్తులను ఆకట్టుకుంటున్నాయి. అలాగే పిల్లలు ఆడు కోవడానికి ఇక్కడ ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. పిల్లాపాపలతో వచ్చిన భక్తులు ఆహ్లాదాన్ని పొందుతున్నారు. అలాగే అంత్య పుష్కరాల సందర్భంగా ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ చూపరులను మంత్రముగ్ధులను చేస్తోంది. కాళేశ్వర ముక్తీశ్వర ఆలయంలో మంగళ, గురువారాల్లో కాల సర్ప దోశ పూజలు నిర్వహించడం ఆనవాయితీ. పుష్కరాల నేపథ్యంలో ఆ పూజలను తాత్కలికంగా నిలిపివేశారు. పుష్కర స్నానం ఆచరించి ఆలయంలో ముక్తీశ్వరుడిని దర్శించుకుని వెళ్లారు. శ్రీకాళేశ్వర ముక్తీశ్వరస్వామి ఆలయంలో ప్రతి రోజూ శివపార్వతుల కల్యాణ మహోత్సవం నిర్వ హించడం ఇక్కడ ప్రత్యేకత. ఈ ఆలయానికి వచ్చే భక్తులు ఈ కల్యాణోత్సవంలో పాల్గొని పునీతులవుతారు. ఉదయం 11 గంటల నుంచి 12 గంటల వరకు ఈ కల్యాణాన్ని నిర్వహించి వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలను అందిస్తున్నారు.

# మోపాల్ మండలంలో చిరుత సంచారం

## గ్రామ శివారులో సంచరించినట్లు గుర్తింపు

**నిజామాబాద్,మే27 :** జిల్లాలోని మోపాల్ మండలంలో చిరుత పులి సంచారం తీవ్ర కలకలం రేపింది. మండల పరిధిలోని సిరిపూర్ గ్రామంలో రాత్రి వేళ చిరుత సంచరించినట్లు స్థానికులు గుర్తించారు. గ్రామ శివార్లలో ఉన్న ఒక పశువుల పాక సమీపంలోకి చిరుత రావడాన్ని గమనించిన ఓ కుక్క గట్టిగా మొరగడంతో, చిరుత అక్కడి నుంచి వెనుతిరిగి వెళ్ళిపోయింది. అయితే, ఈ దృశ్యాలన్నీ స్థానికంగా ఉన్న సీసీటీవీ ఫుటేజ్‌లో స్పష్టంగా రికార్డు కావడంతో సిరిపూర్ గ్రామ ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. రాత్రి వేళల్లో ఒంటరిగా బయటకు రావడానికి, పొలాలకు వెళ్లడానికి రైతులు, కూలీలు భయపడుతున్నారు. ఎప్పుడు ఏ వైపు నుంచి చిరుత దాడి చేస్తుందోనని స్థానికులు కంటిమీద కునుకు లేకుండా గడుపుతున్నారు. ఈ సీసీటీవీ ఫుటేజ్ సోషల్ మీడియాలో వైరల్ కావడంతో చుట్టుపక్కల గ్రామాల్లోనూ ఆందోళన నెలకొంది. అటవీ శాఖ అధికారులు వెంటనే స్పందించి, గ్రామంలో బోన్లు ఏర్పాటు చేసి చిరుతను బంధించాలని, తమకు రక్షణ కల్పించాలని సిరిపూర్ గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# అకాల వర్షంతో చల్లబడ్డ వాతావరణం

**పలు జిల్లాల్లో ఉరుములు, ఈదురుగాలుల వర్షం**

**కల్లాల్లో తడిసిన ధాన్యంతో రైతుల ఆందోళన**

**తక్షణమే ధాన్యం కొనుగోళ్లు చేయాలని డిమాండ్**



**హైదరాబాద్,మే27 :** భానుడి భగభగలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న రాష్ట్ర ప్రజలకు భారీ వర్షంఎండల నుంచి ఉ పశమనం కలిగించినా, అన్నదాతలక మాత్రం కన్నీరు మిగిల్చింది. మంగళవారం అర్ధరాత్రి నుంచి తెలంగాణలోని పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. అకాల వర్షాలకు పలు కొనుగోలు కేంద్లా ధాన్యం తడిసిపోయింది. పలుచోట్ల చెట్లు విరిగిపోయాయి రవాణాకు అంతరాయం ఏర్పడింది. సంగారెడ్డిలో విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో స్థానికులు ఇబ్బంది పడ్డారు. కామారెడ్డి జిల్లాలో వర్షాలకు కల్లాల్లోని ధాన్యం కొట్టుకుపోయింది. సిద్దిపేట జిల్లా ముత్యాలో అత్యధికంగా 12.3 సెం.మీ. వర్షపాతం నమోదయింది. మహబూబానగర్ జిల్లా భూత్పూర్ మండలంలో 11 సెం.మీ., నాగర్‌కర్నూల్ జిల్లా తిమ్మాజీపేటలో 8.4 సెం.మీ., నల్లగొండ జిల్లా గుండ్లపల్లిలో 6.2 సెం.మీ. వర్షం కురిసింది. సిరిసిల్ల, పెద్దపల్లి జిల్లాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది. పిడుగులు పడే అవకాశం ఉండటంతో వాతావరణ శాఖ ప్రజలను అప్రమత్తం చేసింది. ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే ధాన్యం తడిసిపోయి నష్టపోతున్నామని రైతులు ఆరోపించారు. డిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని రైతుల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రెక్కలు ముక్కలు చేసుకొని, అప్పులు జేసి ఇంటిల్లిపాది ఆరుగాలం శ్రమించి పంటలు పండిస్తే.. అన్నదాతలకు చివరకు కన్నీళ్లే మిగిలాయి. ప్రభుత్వ నిర్లక్ష్యంతో కాంటా పెట్టాల్సిన వడ్లు అకాల వర్షాలకు కండ్ల ముందే నీళ్లలో కొట్టుకుపోతుంటే రైతులు కన్నీటి పర్యంతమయ్యారు. అష్టకష్టాలు పడి రైతులు కష్టాలను దిగమింగుకొని ధాన్యపు సిరులు పండించారు. పుట్లకొద్ది పండిస్తే ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా, ధాన్యం కొనుగోలు చేయకపోవడం, అరకొరా కొన్నా కాంటాలు పెట్టకపోవడం, నెలల తరబడి గన్నీ సంచులు అందక, మద్దతు ధర లభించక, తరుగు పేరుతో మిల్లర్ల దోపిడీ, తీరా కాంటాలు పెట్టాక లారీల కొరతతో లోడింగ్ చేయకపోవడంతో కల్లాల్లోనే ధాన్యం పంటలు తడిసి ముద్దయ్యింది. సకాలంలో కొనుగోలు చేసి ఉంటే తమకు నష్టం జరిగేది కాదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరతో కొనాలని అన్నదాతలు డిమాండ్ చేస్తున్నారు. మెదక్ జిల్లాలో ఈదురు గాలులు బీభత్సం సృష్టించింది. మంగళవారం రాత్రి నుంచి ఈదురు గాలులతో భారీ వర్షం పడడంతో కొనుగోలు కేంద్రాల్లో ఉన్న వరి ధాన్యం వర్షానికి తడిసిపోయింది. ఈదురు గాలులు భారీగా వీచడంతో చెట్లు కరెంటు స్తంభాలు కూలిపోయాయి. మెదక్ జిల్లాలోని మెదక్, హవేలీ ఘనాపూర్, పాపన్నపేట, కుల్చారం, కౌడిపల్లి, చిలిపిచెడ్, చిన్న శంకరంపేట్, రామాయంపేట, చేగుంట తో పాటు పలు మండలాల్లో కల్లాల్లోని ధాన్యం పూర్తిగా తడిసిపోయింది. ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో దాన్యం బస్తాలు తడిచిపోవడంతో రైతులు కన్నీరు పెట్టుకుంటున్నారు. ప్రభుత్వం సకాలంలో ధాన్యం కొని ఉంటే తమకు నష్టం జరిగేది కాదని రైతులు కన్నీరు మున్నీరవుతున్నారు. కొన్నిచోట్ల వడ్ల కుప్పలు ఉ ండగా మరికొన్ని చోట్ల వరి ధాన్యం బస్తాలో నింపించారు. కాంటజేసిన లారీలు సకాలంలో రాకపోవడంతో ధాన్యం బస్తాలు కొనుగోలు కేంద్రాలలో నిలువ చేశారు. అకాల వర్షానికి వరి ధాన్యం తడిచిపోవడంతో తమకు తీవ్ర నష్టం జరిగిందని రైతులు కన్నీరు పెట్టుకుంటున్నారు.

### పలు జిల్లాలకు వాతావరణ శాఖ హెచ్చరికలు

తెలంగాణలో పలు జిల్లాలకు వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. మోస్తరు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరించారు. ఆ సమయంలో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందన్నారు. ఈ మేరకు హైదరాబాద్ సహా పలు జిల్లాలకు అలర్ట్ జారీ చేశారు. జనగామ, మహబూబ్‌నగర్, మేడ్చల్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో రానున్న మూడు గంటల్లో వర్షాలు కురవనున్నట్లు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. అలాగే రంగారెడ్డి, సంగారెడ్డి, సిద్దిపేట జిల్లాలకు ఈదురుగాలుల హెచ్చరికలు జారీ చేశారు. ఈ మేరకు ఆయా జిల్లాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తెలుగు రాష్ట్రాల్లో రెండు, మూడు రోజులుగా ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తున్నాయి. కొన్ని నెలలుగా ఎండలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలకు ఇది ఉపశమనం కలిగించినట్లు అయ్యింది. మరోవైపు అకాల వర్షాలతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. వర్షాల దృష్ట్యా రైతులు అప్రమత్తంగా ఉండాలని సంబంధిత అధికారులు సూచిస్తున్నారు.

# పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ

**అప్రమత్తంగా ఉండాలని అధికారులకు ఆదేశం**

**ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలన్న రేవంత్**

**హైదరాబాద్,మే27 :** వాతావరణ శాఖ పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసిన నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తమైంది. ఈ క్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో భారీ వర్షాలు, బలమైన ఈదురుగాలులపై అలర్ట్‌గా ఉండాలని దిశానిర్దేశం చేశారు. ప్రత్యేకంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా అదనపు ఏర్పాట్లు చేయాలని సీఎం ఆదేశించారు. ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేసి రైతులకు ఎలాంటి నష్టం కలగకుండా చూడాలని అధికారులకు మార్గనిర్దేశం చేశారు. కల్లాల్లో నిల్వ ఉంచిన ధాన్యం వర్షానికి తడవకుండా అవసరమైన టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని సీఎం సూచించారు. ఇప్పటికే కొనుగోళ్లు పూర్తయిన కేంద్రాల నుంచి టార్పాలిన్లను ఇతర అవసరమైన ప్రాంతాలకు తరలించాలని పేర్కొన్నారు. రైతుల ధాన్యం భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులకు స్పష్టం చేశారు. అలాగే వాతావరణ కేంద్రం బలమైన ఈదురుగాలుల హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో అధికారులు వెంటనే స్పందించేలా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలు అవసరం లేకుండా బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు.

# రణరంగంగా మారిన గాంధీభవన్

## మంత్రుల సమక్షంలోనే నేతల బాహాబాహీ



**హైదరాబాద్,మే27 :** హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ సమావేశంలో ఘర్షణ చోటుచేసుకుంది. గాంధీభవన్‌లో మంత్రులు పొన్నం ప్రభాకర్, అజహరుద్దీన్, విహెచ్, ఎమ్మెల్సీలు బల్మూరి, అద్దంకి దయాకర్‌ల సమక్షంలోనే నేతలు ఫిరోజ్‌ఖాన్, ఉస్మాన్ అల్ హజీ బాహాబాహీకి దిగారు. ప్రొటోకాల్ విషయంలో వీరి మధ్య గొడవ జరిగింది. అజహరుద్దీన్ పక్కన కూర్చునే అంశంలో వివాదం చెలరేగింది. ఈ క్రమంలో ఉస్మాన్ అల్ హజీ నెట్టివేయడంతో ఫిరోజ్‌ఖాన్ కిందపడిపోయారు. ఇద్దరి మధ్య ఘర్షణను అడ్డుకునేందుకు సీనియర్ నేత వీహెచ్ యత్నించారు. ఆయన్ను కూడా నెట్టివేసేలా వ్యవహరించడంతో నేతలు అడ్డుకున్నారు. ఈ పరిణామంతో మంత్రి అజహరుద్దీన్ అక్కడి నుంచి వెళ్లిపోయారు. సమావేశం ముగిసినట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించారు. హైదరాబాద్‌లోని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయం గాంధీభవన్ సర్ ప్రక్రియపై చర్చించేందుకు బుధవారం ఏర్పాటు చేసిన సమావేశం తీవ్ర ఉద్రిక్తతకు వేదికైంది. పార్టీ సీనియర్ నేత, మంత్రి మహ్మద్ అజారుద్దీన్ పక్కన కూర్చొనే విషయంలో కాంగ్రెస్ నాయకులు ఫిరోజ్‌ఖాన్, కార్వాన్ ఇన్ చార్జ్ ఉస్మాన్ ఆల్ హాజీల్ర మధ్య తీవ్ర ఘర్షణ చోటుచేసుకుంది. మొదట ఇద్దరి మధ్య మాటల యుద్ధంతో ప్రారంభమైన ఈ గొడవ కాస్తా శృతిమించి ఒకరి చొక్కాలు ఒకరు పట్టుకునే వరకు వెళ్లింది. ఈ క్రమంలోనే ఆగ్రహంతో ఉస్మాన్.. ఫిరోజ్‌ఖాన్‌ను గట్టిగా తోసేయడంతో ఆయన ఒక్కసారిగా కిందపడిపోయారు. గాంధీభవన్ లో సీనియర్ నేతల సమక్షంలోనే ఈ రసాభాస జరగడంతో అక్కడ ఉన్న పార్టీ శ్రేణులు ఒక్కసారిగా షాక్‌కు గురయ్యాయి. ఈ గొడవ మరింత పెద్దది కాకుండా ఉండేందుకు అక్కడే ఉన్న సీనియర్ కాంగ్రెస్ నేత వి.హనుమంతరావు (వీహెచ్) వెంటనే జోక్యం చేసుకుని ఇరువర్గాలను అడ్డుకునే ప్రయత్నం చేశారు. అయితే, ఆవేశంలో ఉన్న నేతలు వీహెచ్‌ను కూడా పక్కకు తోసేసేందుకు ప్రయత్నించడంతో వాతావరణం మరింత వేడెక్కింది. వెంటనే అప్రమత్తమైన మిగతా కాంగ్రెస్ నాయకులు, భద్రతా సిబ్బంది మధ్యలో దూరి ఇరువర్గాలను విడదీయడంతో పరిస్థితి అదుపులోకి వచ్చింది.

# డిజిటల్ చెల్లింపుల్లో జాగ్రత్త

## ప్రజలను హెచ్చరించిన సిపి సజ్జన్నార్

**హైదరాబాద్,మే27 :** బక్రీద్ పండుగ నేపథ్యంలో.. డిజిటల్ చెల్లింపుల విషయంలో వ్యాపారులు జాగ్రత్తగా ఉండాలని హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ హెచ్చరించారు. ఇటీవల కాంచన్‌బాగ్, రాజేంద్రనగర్ పీఎస్‌ల పరిధుల్లో రెండు డిజిటల్ మోసాలు వెలుగులోకి వచ్చాయని సీపీ తెలిపారు. కాంచన్‌బాగ్‌లో ఆరుగురు వ్యక్తులు ఒక వ్యాపారితో బేరమాడి, రూ.5వేలు చెల్లించినట్లుగా చూపించే నకిలీ యాప్ స్క్రీన్‌ను చూపించి రూ.68వేల విలువైన పశువులతో ఉడాయించారని తెలిపారు. అదేవిధంగా, రాజేంద్రనగర్‌లో నలుగురు వ్యక్తులు రూ.48వేల విలువైన మేకలను కొనుగోలు చేసి, నకిలీ పేమెంట్ యాప్‌తో బురిడీ కొట్టించారన్నారు. ఖాతాలో డబ్బు జమ కాలేదని గుర్తించిన బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో, మేకలు, గొర్రెల అమ్మకందారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పశువులను అప్పగించే ముందు, మీ బ్యాంకింగ్ ఖాతాలో బ్యాలెన్స్ నిర్ధారించుకోవాలన్నారు. ఎవరైనా మోసం చేయడానికి ప్రయత్నిస్తే డయల్ 100కు కాల్ చేసి పోలీసు అధికారులకు సమాచారం అందించాలని సూచించారు.

# వక్ఫ్ భూముల గొడవలే కారణం

## న్యాయవాది హత్య కేసులో పోలీసుల నిర్ధారణ

## తండ్రీకొడుకులను అరెస్ట్ చేసిన పోలీసులు

**హైదరాబాద్,మే27 :** న్యాయవాది మొయినుద్దీన్ హత్యకేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ హత్య కేసులో ప్రమేయం ఉన్న హైదరాబాద్‌కు చెందిన రాజకీయ నేతతోపాటు ఆయన కుమారుడిని పోలీసులు బుధవారం అరెస్ట్ చేశారు. అనంతరం వారిని పోలీస్ స్టేషన్‌కు తరలించి.. విచారిస్తున్నారు. వక్ఫ్ బోర్డు నుంచి సదరు రాజకీయ నేతను తప్పించాలని న్యాయవాది మొయినుద్దీన్ తీవ్రంగా ప్రయత్నించారు. దీంతో రూ.15 లక్షల సుపారీ ఇచ్చి.. న్యాయవాదిని ఈ తండ్రికొడుకులు హత్య చేయించినట్లు తెలుస్తోంది. హైదరాబాద్‌లోని మలక్‌పేట, లక్డీకాపూల్, మల్లేపల్లి భూముల వివాదంలో ఈ న్యాయవాది హత్య జరిగిందని పోలీసుల విచారణలో వెల్లడయింది. వక్ఫ్ బోర్డు భూముల రక్షణ కోసం ప్రముఖ న్యాయవాది ఖాజా మొయినుద్దీన్ పోరాడుతున్నారు. మే 23వ తేదీన మాసబ్ ట్యాంక్ సమీపంలో మొయినుద్దీన్.. తన కారు ఎక్కుతున్నారు. అదే సమయంలో వెనుక నుంచి వచ్చిన ఓ కారు ఆయన్ని బలంగా ఢీకొట్టి.. అక్కడి నుంచి వెళ్లిపోయింది. ఈ విషయాన్ని గమనించిన మొయినుద్దీన్ కుటుంబ సభ్యులు.. వెంటనే ఆయన్ని సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మొయినుద్దీన్ మరణించారు. ఘటనపై తొలుత పోలీసులు హిట్ అండ్ రన్ కేసుగా నమోదు చేశారు. ఈ ఘటనపై పలు సందేహాలు వ్యక్తం కావడంతో.. ఈ కేసును పోలీసులు లోతుగా దర్యాప్తు చేశారు. ఈ ఘటన జరిగిన ప్రదేశంలో సీసీ టీవీ కెమెరా ఫుటేజ్‌లను పోలీసులు జల్లెడ పట్టారు. న్యాయవాదిని ఢీకొట్టిన కారుకు నెంబర్ ప్లేట్ లేకపోవడంతో.. ఈ పక్కా ఎ÷-లాన్ ప్రకారం జరిగిన హత్యగా పోలీసులు నిర్ధారించుకున్నారు. దీంతో నిందితుల గాలింపు కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. వక్ఫ్ భూముల విషయంలోనే ఈ హత్య జరిగినట్లు పోలీసులు నిర్ధారించారు.

# కల్లాల వద్ద రైతుల దుస్థితి

**పంటల కొనుగోలు లేక దీనావస్థ**

**వారిని వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలి**

**బీఆర్ఎస్ శ్రేణులు రైతులకు అండగా నిలవాలి**

**పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ పిలుపు**




**హైదరాబాద్,మే27 :** రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న అకాల వర్షాలు, ఈదురు గాలుల కారణంగా అనేక వ్యవసాయ మార్కెట్ యార్డులు, కొనుగోలు కేంద్రాల్లో ఆరబోసిన వరి, మొక్కజొన్న తదితర పంటలు తీవ్రంగా దెబ్బతినడం అత్యంత బాధాకరమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ తారక రామారావు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ, రైతాంగానికి అండగా ఉండాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ ఆపత్కాలంలో రైతన్నలకు భరోసా ఇవ్వాలని పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. కరీంనగర్, మహబూబ్‌నగర్, నల్లగొండ జిల్లాలతో సహా రాష్ట్ర వ్యాప్తంగా రెండు రోజులుగా కురిసిన అకాల వర్షాలకు పలు మార్కెట్ యార్డుల్లో వడ్లు వర్షానికి కొట్టుకుపోతుంటే రైతన్నలు కన్నీరుమున్నీరు అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కరెంటు లేక సెల్‌ఫోన్‌ల వెలుతురులో రైతులు తమ ధాన్యాన్ని కాపాడుకోవడానికి పడుతున్న అవస్థలు ప్రభుత్వ నిర్లక్ష్యానికి అద్దం పడుతున్నాయని మండిపడ్డారు. ప్రభుత్వ అసమర్థత, ముందుచూపు లేకపోవడం వల్లే నేడు రైతన్నలు ఈ దుస్థితిని ఎదుర్కొంటున్నారని, ధాన్యం కొనుగోళ్లలో జరుగుతున్న తీవ్ర జాప్యం వల్లే రైతుల ఆరుగాలం కష్టం కళ్లముందే నీళ్లపాలవుతోందని ధ్వజమెత్తారు. ఈ కష్టకాలంలో రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఎంతైనా ఉందని స్పష్టం చేశారు. ఈ విపత్కర పరిస్థితుల్లో రైతాంగానికి అండగా నిలిచేందుకు బీఆర్ఎస్ శ్రేణులన్నీ క్షేత్రస్థాయిలోకి వెళ్లాలని కేటీఆర్ సూచించారు. పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తక్షణమే తమ తమ పరిధిలో అకాల వర్షాల వల్ల ప్రభావితమైన అన్ని మార్కెట్ యార్డులు, కొనుగోలు కేంద్రాలను సందర్శించాలని ఆదేశించారు. రైతుల పక్షాన నిలబడి ఈ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని, తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసేలా, రైతులకు న్యాయం జరిగేలా రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ఒత్తిడి పెంచాలని దిశానిర్దేశం చేశారు. మార్కెట్ యార్డుల్లో తడిసిన వరి, మొక్కజొన్న తదితర ధాన్యాన్ని తేమ శాతం, తరుగు లాంటి ఎలాంటి సాకులు చెప్పకుండా బేషరతుగా కనీస మద్దతు ధరకు ప్రభుత్వమే కొనుగోలు చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. వర్షాలకు పంట నష్టపోయిన రైతులందరికీ వెంటనే నష్టపరిహారం అందించి ఆదుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మొద్దునిద్ర వీడి, తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

# త్వరలో ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ




**ఇప్పటికే సుమారు లక్ష ఇళ్ల నిర్మాణం పూర్తి**

**జీహెచ్ఎంసీ పరిధిలో 18వేల ఇళ్లు మంజూరు**

**కేటీఆర్ సవాల్‌పైనా మరోమారు ఘాటు విమర్శలు**

**మీడియా సమావేశంలో మంత్రి పొంగులేటి**

**హైదరాబాద్,మే27 :** రాష్ట్రవ్యాప్తంగా త్వరలో ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ కార్యక్రమం చేపడతామని తెలంగాణ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఇప్పటికే సుమారు లక్ష ఇళ్ల నిర్మాణం పూర్తయిందని చెప్పారు. జూన్ చివరి నాటికి మరో లక్ష పూర్తవుతాయన్నారు. జీహెచ్ఎంసీ పరిధిలో 18వేల ఇళు మంజూరు చేశామని మంత్రి వివరించారు. సచివాలయంలో సహచర మంత్రులు పొన్నం ప్రభాకర్, అజహరుద్దీన్‌తో కలిసి పొంగులేటి మీడియా సమావేశం నిర్వహించారు. తొలిదశలో హైదరాబాద్‌లో లక్ష ఇళ్లు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. దీనికి అవసరమైన కార్యాచరణ కోసం క్షేత్రస్థాయిలోకి వెళ్లాం. 13 చోట్ల స్థలాలు పరిశీలించాం. జీహెచ్ఎంసీలో స్థలం కొరతతో 18వేల ఇళ్లే ఇచ్చాం. పేదల ఇళ్ల కోసం విలువైన ప్రభుత్వ భూములను కేటాయిస్తున్నాం. జీవనోపాధికి అనుగుణంగా ఉండే ప్రాంతాల్లో, నివాసయోగ్యమైన ప్రదేశాల్లో ఇళ్లు నిర్మించి ఇస్తాం అని వివరించారు. పేదల ఆలోచనలు, సూచనలకు అనుగుణంగానే యుద్ధ ప్రాతిపదికన ఇళ్లు నిర్మిస్తాం. ఒక్క రూపాయి ఫీజు కూడా తీసుకోకుండా మహిళల పేరుమీద రిజిస్ట్రేషన్ న్ చేస్తాం. సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ఇళ్ల పంపిణీ జరుగుతుంది. బీఆర్ఎస్ ప్రభుత్వం నియోజకవర్గానికి 10 ఇళ్లు కూడా నిర్మించలేదు. మా ప్రభుత్వం వచ్చాక ఒక్కో నియోజకవర్గానికి 3,500కు పైగా ఇళ్లు ఇచ్చాం. రెండో విడతలో 2వేల ఇళ్లు కేటాయిస్తాం అని పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఇదిలావుంటే ఇందిరమ్మ ఇళ్లపై బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌కు, తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో కేటీఆర్‌కు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి బుధవారం హైదరాబాద్‌లో సవాల్ విసిరారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో నిర్మించిన ఇళ్ల కంటే ఎక్కువ కడితేనే తాను వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తానని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. లేదంటే ఎమ్మెల్యేగా కూడా పోటీ చేయనని పేర్కొన్నారు. మీకంటే ఎక్కువ ఇళ్లు నిర్మిస్తే.. మీరు పోటీకి దూరంగా ఉంటారా? అంటూ కేటీఆర్‌ను పొంగులేటి శ్రీనివాసరెడ్డి సవాల్ విసిరారు. వీరిద్దరి మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. తెలంగాణ రాజధాని హైదరాబాద్ మహానగరంలో ఒక్క ఇందిరమ్మ ఇల్లు కట్టినట్లు నిరూపించినా.. తాను రాజకీయ సన్యాసం తీసుకుంటానని ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వానికి బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ సవాల్ విసిరారు. ఈ సవాల్‌పై మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ట్విట్టర్ వేదికగా స్పందించారు. మే 23వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో హైదరాబాద్‌లోని మూడు కార్పొరేషన్ల పరిధిలో లక్ష ఇందిరమ్మ ఇళ్లు నిర్మించాలని నిర్ణయించినట్లు తెలిపారు. అధికారంలోకి వచ్చిన తొలి రెండున్నర ఏళ్లలోనే రాష్ట్రంలో 4.5 లక్షల ఇళ్లు నిర్మిస్తున్నామన్నారు. ఇందిరమ్మ పాలన అంటే ఏమిటో గ్రామాల్లోకి వెళ్లి ఆ ఇళ్లు కట్టుకున్న కుటుంబాలను అడిగితే తెలుస్తుందని కేటీఆర్‌కు ఆయన స్పష్టం చేశారు. ఫామ్‌హౌస్‌లలో ఉంటే ఏం తెలుస్తుందంటూ కేటీఆర్‌కు మంత్రి పొంగులేటి చురకలంటించారు. అలాగే జూన్ 1వ తేదీన మరో 2.5 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు సీఎం రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టనున్నారని వివరించారు. అసెంబ్లీ ఎన్నికల నుంచి నిన్న మొన్నటి వరకు జరిగిన ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటిందని కేటీఆర్‌కు పొంగులేటి గుర్తు చేశారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు వీఆర్ఎస్ ఇచ్చేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని కేటీఆర్‌కు పొంగులేటి స్పష్టం చేశారు. దాంతో మీరు ప్రత్యేకంగా రాజకీయ సన్యానం తీసుకోనక్కర్లేదరటూ కేటీఆర్‌కు మంత్రి పొంగులేటి వ్యంగ్యంగా అన్నారు.

# ప్రొఫెసర్ నాగేశ్వర్ చేసిన తప్పేంటి

**అరెస్ట్ చేస్తామన్న ప్రచారంపై పాశం యాదగిరి ఆగ్రహం**

**చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లపై ఘాటు విమర్శలు**

**హైదరాబాద్,మే27 :** ప్రొఫెసర్ కే.నాగేశ్వర్ రావు ఏపీ ప్రభుత్వంపై చేసిన విమర్శల నేపథ్యంలో ఆయనను అరెస్ట్ చేయడానికి జరుగుతున్న ప్రయత్నాలను తెలంగాణ ఉద్యమనేత, సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి తీవ్రంగా ఖండించారు. నాగేశ్వర్ రావు చేసిన విమర్శల్లో అంత తప్పు ఏముందని, ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కు లేదా అని ఆయన పాలకులను ప్రశ్నించారు. కేవలం విమర్శలు చేసినందుకే ఒక మేధావిని అరెస్ట్ చేయడానికి ప్రయత్నించడం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లపై ఘాటైన విమర్శలు గుప్పించారు. ఒకప్పుడు విప్లవ వీరుడు చేగువేరా బొమ్మలను, ఆయన సిద్ధాంతాలను గుండెలకు హత్తుకుని తిరిగిన పవన్ కళ్యాణ్, ఈరోజు స్వార్థ రాజకీయాల కోసం చంద్రబాబు నాయుడు బొమ్మలను పట్టుకుని తిరుగుతున్నారని ఎద్దేవా చేశారు. మేధావి, విద్యావేత్త అయిన ప్రొఫెసర్ కె. నాగేశ్వర్ రావు తో పోలిస్తే పవన్ కళ్యాణ్ ఒక 'లిల్లీపుట్' లాంటివాడని వ్యాఖ్యానించారు. ఎన్నో పెళ్లిళ్లు చేసుకున్న పవన్ కళ్యాణ్ ఇతరులకు సంస్కారం గురించి హితబోధలు చేయడం ఏమిటని ఆయన నిలదీశారు. అసలు అటువంటి వ్యక్తిని తీసుకువెళ్లి ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రిని చేయడమే ఒక పెద్ద తప్పిదమని ఆయన అభిప్రాయపడ్డారు. మరోవైపు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాజకీయ వ్యూహాలపై, గత చరిత్రపై పాశం యాదగిరి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఎక్కడ పచ్చగా, లాభసాటిగా ఉంటే అక్కడకి వెళ్లి మేసే పశువు తరహాలో, కేవలం అధికారం కోసం రోజుకొక రాజకీయ పార్టీని, రంగులను మార్చే నాయకులు కూడా ఈరోజు నీతులు చెప్తుండటం విడ్డూరంగా ఉందన్నారు. నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, మహానటుడు ఎన్టీ రామారావు మరణానికి కారకుడైన వ్యక్తి, ఈరోజు మళ్లీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా కూర్చోవడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలో మీడియా అక్రిడిటేషన్ల మరియు ఛానళ్ల యాజమాన్యాలపై ఆయన సంచలన నిజాలను వెల్లడించారు. స్వరాష్ట్రమైన తెలంగాణలో స్థానిక జర్నలిస్టులకు కాకుండా, ప్రస్తుతం మొత్తం ఆంధ్రా ప్రాంతానికి చెందిన జర్నలిస్టులకే అక్రిడిటేషన్ల కార్డులు ఎక్కువగా ఉన్నాయని ఆరోపించారు. తెలంగాణలో వి6 , టి న్యూస్ మినహాయిస్తే, మిగిలిన ప్రధాన వార్తా ఛానళ్లన్నీ ఆంధ్రా యాజమాన్యాల చేతుల్లోనే ఉన్నాయని, మీడియా రంగంలో ఇప్పటికీ వారి ఆధిపత్యమే నడుస్తోందని సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి స్పష్టం చేశారు.

# రైతుల ఆగ్రహంలో కాంగ్రెస్ కొట్టుకుపోతుంది

**ధాన్యం సేకరణలో ఎప్పుడూ లేనంత నిర్లక్ష్యం**

**మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి విమర్శలు**

**వనపర్తి,మే27 :** రైతులకు దుర్భర పరిస్థితులు కల్పించిన కాంగ్రెస్ ప్రభుత్వం మట్టికొట్టుకుపోవడం ఖాయమని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. ధాన్యం కొనుగోలులో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఆరోపించారు. బుధవారం బీఆర్ఎస్ శ్రేణులతో కలసి జిల్లాలోని పెద్దమందడి మండలంలో పలు గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నదాతలపై కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రపూరిత చర్యలకు పాల్పడుతోందని విమర్శించారు. ధాన్యం కొనుగోలులో ప్రభుత్వం విఫలమవడం రేవంత్ రెడ్డి చేతగానితనం, నిర్లక్ష్యమేనని ఆరోపించారు. రైతులకు ఉద్దేశపూర్వకంగానే సకాలంలో యూరియా ఇవ్వకుండా, కరెంట్ సరఫరాలో కోతలు పెడుతూ, కొనుగోలులో తీవ్ర జాప్యం చేస్తున్నారని మండిపడ్డారు. రైతులు విసిగిపోయి తమ ధాన్యాన్ని దళారులకు తక్కువ ధరకు అమ్ముకుంటే, ప్రభుత్వంపై భారం పడకుండా ఉంటుందని రేవంత్ కుట్ర చేస్తున్నారని తీవ్రంగా ఆరోపించారు. నాడు కేసీఆర్ పంట చేతికి రాగానే వెంటనే ధాన్యం కొనుగోలు చేసి, వారం రోజుల్లోనే నేరుగా రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేశారని గుర్తు చేశారు. నేడు రేవంత్ తుగ్లక్ పాలనలో రైతులు తమ ధాన్యాన్ని అమ్ముకోవడానికి నెలల తరబడి కొనుగోలు కేంద్రాల్లోనే పడిగాపులు కాయాల్సి వస్తోందని దుయ్యబట్టారు.

# సింగరేణిలో 40 లక్షల మెట్రిక్ టన్నుల బొగ్గు మాయం

**హరీష్ రావు ఆరోపణల నుంచి దృష్టి మరల్చే యత్నం**

**తనపై నిందలు మోపి మళ్లీ జైలుకు పంపే కుట్రలు**

**మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ఆరోపణ**

**హైదరాబాద్,మే27 :** సింగరేణిలో 40 లక్షల మెట్రిక్ టన్నుల బొగ్గు మాయం పై హరీష్ రావు సంచలన ఆరోపణల నుంచి దృష్టిని మరల్చడానికే మంత్రులు తనపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ తెలిపారు. తెలంగాణ భవన్‌లో బుధవారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణి కార్మిక సంఘం సమావేశంలో తాను మాట్లాడిన మాటలను వక్రీకరించి తనపై కాంగ్రెస్ ఎమ్మెల్సీలు డీజీపీకి ఫిర్యాదు చేసినట్లు సమాచారం ఉందని పేర్కొన్నారు. సింగరేణిని సీఎం బామ్మర్దికి అప్పగించారని ఆరోపించారు. తనపై తెలంగాణ ఉద్యమంలో 226 కేసులు ఉన్నాయని, సీసీఎస్ డార్క్ సెల్‌తో సహా హైదరాబాద్ నగరంలో అన్ని పోలీస్ స్టేషన్‌లో ఉన్నానని వెల్లడించారు.సింగరేణి కార్మికులు, ప్రజల ఓట్లతో రెండు సార్లు గెలిచాను.ప్రజల దృష్టిని మరల్చడానికి తన వ్యాఖ్యలను చీప్ ట్రిక్ కింద వాడారని విమర్శించారు. సీఎం కార్యాలయం డైరెక్షన్ మేరకు తనను ట్రోల్ చేస్తున్నారని వివరించారు. మరోసారి తనపై కేసు పెట్టి జైలుకు పంపుతారేమోనన్న అనుమానం వ్యక్తం చేశారు . క్యాతనపల్లి మున్సిపాలిటీ చైర్మన్,వైస్ చైర్మన్ ఎన్నిక సందర్భంగా ఇబ్బందులు పెట్టి జైలుకు పంపారని గుర్తు చేశారు. . ఫార్మా కంపెనీని కాలుస్తా అన్న జడ్చర్ల ఎమ్మెల్యేపై, నరుకుతా అన్న రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ ఠాగూర్‌పై కేసులు ఎందుకు పెట్టలేదని ప్రశ్నించారు. నాడు ప్రగతి భవన్‌ను బాంబులు పెట్టి పేల్చాలని పీసీసీ అధ్యక్షుడి హోదాలో మాట్లాడిన రేవంత్ రెడ్డిపై కేసు పెట్టాలని

అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పట్ల ఏ వర్గం సంతృప్తిగా లేదని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో కాంగ్రెస్ ప్రభుత్వం తనను టా÷–గ్గ్÷ట్ చేసింది. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి టా÷–గ్గ్÷ట్ చేస్తోందని ఆరోపించారు. శ్రీలంకలో,బంగ్లాదేశ్ లో ప్రజలు తిరగబడునట్లు తెలంగాణలోను ప్రజల తిరుగుబాటు వస్తుందని వెల్లడించారు. సీఎం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పర్యటించే లోగా రైతుల సమస్యలు తీర్చాలని డిమాండ్ చేశారు. మీడియా సమావేశంలో బీఆర్ఎస్ నేతలు గెల్లు శ్రీనివాస్ యాదవ్ ,ప్లలె రవికుమార్ , కురువ విజయ్ కుమార్ , తుంగ బాలు , పడాల సతీష్ రాజేష్ ,రవీందర్ రెడ్డి ,హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# గోనె సంచుల్లో డబ్బుల మూటల తరలింపు

**అందుకే సంచుల కొరత: ఆర్ఎస్‌పి ఆరోపణ**

**హైదరాబాద్,మే27 :** కాంగ్రెస్ సర్కార్ పాలనలో కొనుగోలు కేంద్రాల్లో సరిపడా గోనె సంచుల సరఫరా లేక ధాన్యం అమ్ముకోలేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలిసిందే. అయితే ఆ గోనె సంచుల్లేకపోవడానికి కారణం సీఎం రేవంత్ రెడ్డేనంటూ బీఆర్ఎస్ జనరల్ సెక్రటరీ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ చురకలించారు. బీఆర్ఎస్ పార్టీ నిర్వహించిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు కావాల్సిన గోనె బస్తాలు ఎందుకు లేవో తెలుసా..? ఎందుకు లేవంటే ఆ గోనె బస్తాల్లో మన రక్తమాంసాలను పిండి పీల్చి పిప్పి చేసి సంపాదించిన డబ్బును మూటలల్ల పెట్టి.. ఆ మూటలను మొత్తం ప్యాక్ చేసి వాటిని ఢిల్లీకి తరలిస్తున్నడు రేవంత్ రెడ్డి. అందుకే తెలంగాణలో గోనెసంచులు దొరుకతలేవు ఇది వాస్తవం. తెలంగాణలో డబ్బు లేదు. ఎందుకంటే తెలంగాణలో డబ్బంతా అక్కడికి తరలిపోతున్నదని ఆరోపించారు.

# రెవెన్యూ శాఖలో పలువురు బదిలీ

**పలు జిల్లాల్లో తహసిల్దార్లను బదిలీ చేస్తూ ఆదేశాలు**

**హైదరాబాద్,మే27 :** తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖలో ప్రభుత్వం పలువురు అధికారులను బదిలీ చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల్లో పనిచేస్తున్న 12 మంది తహశీల్దార్లను బదిలీ చేస్తూ రెవెన్యూ శాఖ బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. బదిలీ అయిన అధికారులకు తక్షణమే అమల్లోకి వచ్చేలా డిస్ట్రిక్ట్ రెవెన్యూ ఆఫీసర్లు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు గా కొత్త పోస్టింగులను కేటాయించారు. ఈ బదిలీలకు సంబంధించిన పూర్తి నివేదికను, అధికారులు విధుల్లో చేరిన వివరాలను ప్రభుత్వానికి తక్షణమే సమర్పించాలని భూపరిపాలన ప్రధాన కమిషనర్ తో పాటు సంబంధిత జిల్లా కలెక్టర్లను ప్రభుత్వం ఆదేశించింది. ఉత్తర్వుల ప్రకారం బదిలీ అయిన వారిలో నిర్మల్ తహశీల్దార్ మోతీరామ్ ఎ. ను మంచిర్యాల డీఆర్ఓగా, కరీంనగర్‌కు చెందిన బి. రాజేశ్వరిని పెద్దపల్లి డీఆర్ఓగా, పెద్దపల్లికి చెందిన కె.వై. ప్రసాద్‌ను జగిత్యాల డీఆర్ఓగా నియమించారు. అలాగే వనపర్తి నుంచి ఆర్. పాండును నాగర్‌కర్నూల్ డీఆర్ఓగా, ఖమ్మం నుంచి వి. రవికుమార్‌ను ములుగు డీఆర్ఓగా, మేడ్చల్-మల్కాజిగిరి నుంచి జె. స్వామిని కరీంనగర్ డీఆర్ఓగా, నాగర్‌కర్నూల్ నుంచి ఎ. పాండును కామారెడ్డి డీఆర్ఓగా బదిలీ చేశారు. వీరితో పాటు జనగామ తహశీల్దార్ సిహెచ్. శ్రీకాంత్‌ను మహబూబ్‌నగర్ స్పెషల్ కలెక్టర్ పీఏగా నియమించగా, ఎం. సుదర్శన్ రెడ్డి (సూర్యాపేట) ను సిద్దిపేట ఎస్డీసీగా, ఎం. రమాదేవి (ఖమ్మం) ను నల్గొండ ఎస్డీసీగా, జి. కుమారస్వామి (పెద్దపల్లి) ను సిరిసిల్ల ఎస్డీసీగా , ఎన్. వెంకట్ రెడ్డి (కరీంనగర్) ను కరీంనగర్ ఎస్డీసీ (ఎల్‌ఏ) గా బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది.

# పెరుగుతున్న ఎండల తీవ్రత

## అప్రమత్తంగా ఉండాలని ప్రధాని సూచన

**న్యూఢిల్లీ :** దేశంలో రోజురోజుకూ పెరుగుతున్న ఉష్ణోగ్రతల నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రజలకు ఓ కీలక విజ్ఞప్తి చేశారు. దేశంలోని అనేక ప్రాంతాల్లో ఎండ తీవ్రత పెరుగుతోందని పేర్కొన్నారు. అధిక ఉష్ణోగ్రతల కారణంగా ప్రజలు రోజువారీ జీవితంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ పరిస్థితుల్లో ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఈ మేరకు సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా ప్రధాని పోస్టు పెట్టారు. ముఖ్యంగా శరీరం డీహైడ్రేట్‌కు గురికాకుండా చూసుకోవాలని, బయటకు వెళ్లేటప్పుడు తప్పనిసరిగా తాగునీటిని వెంట తీసుకెళ్లాలని సూచించారు. ఎండ తీవ్రత ఉన్న సమయాల్లో అవసరం లేకుండా బయట తిరగకూడదని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. దాహంతో ఉన్న వారికి ఒక గ్లాస్ నీరు అందించాలని, ఇళ్ల ముందు, దుకాణాల బయట మట్టికుండల్లో తాగునీరు ఏర్పాటు చేయాలని కోరారు. ఇతరులకు తాగునీరు అందించే వారిని అభినందిస్తున్నానని ప్రధాని పేర్కొన్నారు. వేసవి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో చిన్నారులు, వృద్ధులు, అనారోగ్య సమస్యలు ఉన్నవారు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ప్రధాని మోదీ సూచించారు.

# మాజీ సీఎం విజయన్ ఇంటి వద్ద ఉద్రిక్తత

## ఈడీ అధికారుల కారుపై రాళ్ల దాడి

## దాడిలో ధ్వంసం అయిన కారు అద్దాలు

## అధికారులకు తృటిలో తప్పిన ప్రమాదం



**తివనంతపురం :** కేరళ మాజీ సీఎం పినరయి విజయన్ ఇంటి వద్ద ఉద్రిక్తత నెలకొంది. మనీలాండరింగ్ కేసు విచారణలో భాగంగా ఆయన నివాసంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు సోదాలు చేపట్టారు. వీటిని తీవ్రంగా వ్యతిరేకించిన పినరయి మద్దతుదారులు.. ఇంటి వద్ద ఆందోళన చేపట్టారు. ఈ క్రమంలో ఈడీ అధికారులపై దాడికి పాల్పడ్డారు. వారి కారు అద్దాలు ధ్వంసం చేశారు. పోలీసులు, కేంద్ర బలగాలు నిలువరించే ప్రయత్నం చేసినప్పటికీ వారు వెనక్కి తగ్గకపోవడంతో అక్కడ కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. దాడి సమయంలో వాహనంలో మహిళా అధికారులు కూడా ఉన్నట్లు సమాచారం. ఆందోళనకారులను సీపీఎం కార్యకర్తలుగా అనుమానిస్తున్నారు. ఈ ఘటనను ఈడీ తీవ్రంగా పరిగణించింది. ఆందోళనకారులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ తిరువనంతపురంలోని థంపనూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఇదిలావుంటే కేరళం మాజీ సీఎం పినరయి విజయ్ నివాసంలో ఈడి రెయిడ్స్‌ను వ్యతిరేకిస్తూ ఆయన మద్దతుదారులు రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసనకు దిగారు. బుధవారం తిరువనంతపురంలో సోదాల అనంతరం తిరిగి వెళుతున్న ఈడీ అధికారుల వాహనాన్ని అడ్డుకున్నారు. ఈ క్రమంలో కొందరు రాళ్లతో వాహనంపై దాడి చేయడంతో కారు అద్దాలు దెబ్బతిన్నాయి. ఈడీ రాక నేపథ్యంలో పినరయి విజయన్ నివాసానికి ఆయన మద్దతుదారులు భారీగా చేరుకోవడంతో పోలీసులు వారిని చెదరగొట్టారు. ఈడీ అధికారుల వాహనాన్ని అక్కడి నుంచి పంపించేశారు. కేంద్ర ప్రభుత్వం కావాలని ఈడి దాడులు నిర్వహిస్తోందని సీపీఎం నేతలు ఆరోపించారు. కొచ్చిన్ మినరల్స్ అండ్ రిటైల్ లిమిటెడ్ (సీఎంఆర్ఎల్) కేసులో మాజీ ముఖ్యమంత్రి పినరయి విజయన్ నివాసాలతో సహా కేరళంలోని 10 ప్రాంగణాల్లో ఈడి సోదాలు నిర్వహిస్తోంది. తిరువనంతపురంలోని మాజీ సీఎం విజయన్ ప్రస్తుత నివాసంతో పాటు ఆయన స్వస్థలమైన కన్నూర్‌లోని మరో ప్రాంగణం, మాజీ సీఎం విజయన్ అల్లుడు, మాజీ మంత్రి మొహమ్మద్ రియాజ్‌కు చెందిన నివాసంలో (కోజికోడ్) కూడా ఈడీ రెయిడ్స్ నిర్వహించింది. సోదాల సమయంలో మాజీ సీఎం, ఆయన కుటుంబ సభ్యులు ఇంట్లోనే ఉండగా బయట మద్దతుదారులు నిరసనలకు తెరతీశారు. సెక్యూరిటీ సిబ్బందిపై కొందరు దాడికి దిగే ప్రయత్నం చేయడంతో పార్టీ సీనియర్ నేతలు వారిని అడ్డుకుని శాంతింపజేసినట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. మాజీ సీఎం విజయన్ కూతురు వీణా విజయన్‌కు చెందిన ఐటీ సంస్థ ఎక్సాలాజిక్ సొల్యూషన్స్ నుంచి ఎలాంటి సేవలు పొందకుండానే సీఎంఆర్ఎల్ డబ్బులు చెల్లించిందన్న ఆరోపణల నేపథ్యంలో ఈడీ ఈ రెయిడ్స్ నిర్వహించింది. సీరియస్ ఫ్రాడ్ ఇన్వెస్టిగేషన్ ఆఫీస్ కూడా రంగంలోకి దిగింది. మొత్తం రూ. 2.7 కోట్లు సీఎంఆర్ఎల్ నుంచి ఎక్సాలాజిక్‌కు అందినట్టు ఆరోపణలు వచ్చాయి. ఐటీ సర్వీసులు, కన్సల్టెన్సీ సేవల మాటున ఈ చెల్లింపులు సాగినట్టు ఆరోపణలు ఉన్నాయి. ఇక ఈడీ కేసును కొట్టేయాలంటూ సీఎంఆర్ఎల్ దాఖలు చేసిన పిటిషన్‌ను కేరళ హైకోర్టు ఇటీవలే తోసిపుచ్చింది. మరోవైపు, ఈ ఆరోపణలను మాజీ సీఎం విజయన్ గతంలోనే కొట్టిపారేశారు. తమ ఇమేజీని దెబ్బతీసే లక్ష్యంగా ఈ ఆరోపణలు పుట్టుకొచ్చాయని చెప్పారు.

# ఉంగాండా మహిళలో ఎబోలా లక్షణాలు

## బెంగళూరుకు చేరుకున్న వెంటనే పరీక్షలు

## ఆస్పత్రిలో వైద్యుల పర్యవేక్షణలో చికిత్స

**బెంగళూరు :** ఆఫ్రికా దేశాల్లో వేగంగా వ్యాపిస్తోన్న ఎబోలాపై ప్రపంచవ్యాప్తంగా ఆందోళనలు నెలకొన్న క్రమంలో బెంగళూరులో ఉగాండాకు చెందిన మహిళకు ఈ వ్యాధి లక్షణాలు కన్పించాయి. దీంతో ఆమెను ఆస్పత్రికి తరలించారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆ మహిళ (28) ఈనెల 23న ఉగాండా నుంచి కెంపెగౌడ విమానాశ్రయంలో దిగారు. ఎబోలా ప్రభావిత ప్రాంతాల నుంచి వచ్చే ప్రయాణికులకు అధికారులు స్క్రీనింగ్ నిర్వహిస్తున్న క్రమంలో ఆ మహిళలో ఈ వ్యాధికి సంబంధించి తేలికపాటి లక్షణాలను గుర్తించారు. దీంతో ముందుజాగ్రత్త చర్యగా ఆమెను వెంటనే ఆస్పత్రికి తరలించారు. ఆమె శాంపిల్స్ సేకరించి, పరీక్షల కోసం పుణెళిలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీకి పంపించారు. రెండు రోజుల్లో వీటి ఫలితాలు వెలువడే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. కాగా.. ప్రస్తుతం ఆ మహిళ ఆరోగ్యం నిలకడగానే ఉందని వైద్యులు తెలిపారు. కర్ణాటక ఆరోగ్యశాఖ ముఖ్యకార్యదర్శి రిత్విక్ రంజన్‌పాండే దీనిపై మాట్లాడారు. ప్రస్తుతం ఆ మహిళ వైద్యాధికారుల పర్యవేక్షణలో ఉందన్నారు. ఆమెలో కన్పించిన లక్షణాలు ఎబోలాకు సంబంధించినవేనా.. కాదా అనే విషయంపై స్పష్టత ఇవ్వలేమన్నారు. ఈ సందర్భంగా సదరు మహిళలో ఒళ్లునొప్పులు, అలసట వంటి లక్షణాలను ఎయిర్‌పోర్టు సిబ్బంది గుర్తించారు. వెంటనే ఆమెను బెంగళూరు ఇందిరానగర్‌లోని ప్రభుత్వ అంటువ్యాధుల ఆస్పత్రికి తరలించి ఐసోలేట్ చేశారు. మహిళకు ఇప్పటివరకు ఎబోలా వ్యాధి నిర్ధారణ కానప్పటికీ ఆస్పత్రి సిబ్బంది ముందస్తు జాగ్రత్తలు చేపట్టారు. ఎబోలా నిర్ధారించేందుకు పరీక్ష నమూనాలను పుణెలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ (ఔఎ÷ఎ)కి తరలించారు. కాగా, మరో రెండు రోజుల్లో ఫలితాలు వెలువడే అవకాశం ఉంది. మరోవైపు భారతదేశంలో ఎబోలా వైరస్ వ్యాధి కేసులు నమోదు కాలేదని, ప్రయాణికురాలి పరిస్థితి నిలకడగానే ఉందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ తెలిపింది. 'ఆఫ్రికాలోని కొన్ని ప్రాంతాల్లో ఇటీవల ఎబోలా వైరస్ వ్యాప్తి చెందిన దృష్ట్యా భారత ప్రభుత్వం పరిస్థితిని నిశితంగా పర్యవేక్షిస్తోంది' ఓ ప్రకటనలో పేర్కొంది.

# కర్ణాటకలో మారుతున్న సమీకరణాలు

**సిద్ధరామయ్యను తప్పుకోవాలని అధిష్టానం సూచన**

**నేడు గవర్నర్ అపాయింట్‌మెంట్ కోరినట్లు సమాచారం**

**30న డికె శివకుమార్ ప్రమాణం చేస్తారన్న ప్రచారం**

**సిద్ధరామయ్యను రాజ్యసభకు పపంపాలని అధిష్టానం నిర్ణయం**



**న్యూఢిల్లీ :** కర్నాటకం క్లైమాక్స్‌కు చేరినట్లు తెలుస్తోంది. కర్ణాటకలో నాయకత్వ మార్పుపై కాంగ్రెస్ అధిష్ఠానం చురుగ్గా పావులు కదుపుతోంది. మే 30వ తేదీ శనివారంనాడు కొత్త ముఖ్యమంత్రి ప్రమాణస్వీకారం చేసే అవకాశాలున్నాయని పార్టీ వర్గాల తాజా సమాచారం. కొత్త మంత్రివర్గంలో ముగ్గురు ఉపముఖ్యమంత్రులకు చోటు కల్పిస్తారని తెలుస్తోంది. వీరిలో షెడ్యూల్డ్ కులాలకు చెందిన ఒకరు, ఓబీసీ వర్గానికి చెందిన మరొకరితో పాటు ఒక మహిళ ఉంటారు. కర్ణాటకలో నాయకత్వ మార్పునకు మార్గం సుగమం చేయాలని, జాతీయ స్థాయిలో కీలకమైన సంస్థాగత బాధ్యత చేపట్టాలని ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను పార్టీ అధిష్ఠానం కోరినట్టు విస్తృత ప్రచారం జరుగుతోంది. రాహుల్ గాంధీ నుంచి నేరుగా ఈ సందేశం రావడంతో సిద్ధరామయ్య సైతం పదవి నుంచి తప్పుకునే అవకాశం ఉందని అంటున్నారు. తాజా సమాచారం ప్రకారం, ఈనెల 28న అపాయింట్‌మెంట్ ఇవ్వాలని గవర్నర్ తావర్‌చంద్ గెహ్లాట్‌ను సిద్ధరామయ్య కోరారు. అదేరోజు తన రాజీనామా పత్రాన్ని అందజేసి, తన డిప్యూటీ డీకే శివకుమార్ ముఖ్యమంత్రి పగ్గాలు చేపట్టేందుకు మార్గం సుగమం చేస్తారు. 'గురువారంనాడు అపాయింట్‌మెంట్ ఇవ్వాలని గవర్నర్‌ను ముఖ్యమంత్రి కోరిన మాట నిజమే' అని సిద్ధరామయ్య సన్నిహితుడు ఒకరు తెలిపారు. సిద్ధరామయ్య పదవి నుంచి తప్పుకోనున్నారనే ఊహాగానాల నేపథ్యంలో తన క్యాబినెట్ మంత్రులతో కీలకమైన బ్రేక్‌ఫాస్ట్ మీట్‌ను ఆయన గురువారం ఉదయం ఏర్పాటు చేయనున్నట్టు అధికారిక వర్గాల సమాచారం. కాగా, ఢిల్లీలో ఉన్న డీకే శివకుమార్ బుధవారం మధ్యాహ్నం బెంగళూరు చేరుకుని తిరిగి గురువారం హస్తినకు వెళ్లారు. ముఖ్యమంత్రి అధికారిక నివాసంలో జరిగే బ్రేక్‌ఫాస్ట్ సమావేశంలో పాల్గొనే అవకాశం ఉంది. కర్ణాటకలో నాయకత్వ మార్పిడి సజావుగా పూర్తి చేసేందుకు కేంద్ర నాయకత్వం గట్టి కసరత్తే చేస్తోంది. ఇందులో భాగంగా సీఎం సిద్ధరామయ్య సేవలను కేంద్ర స్థాయిలో ఉపయోగించు కునేందుకు వీలుగా ఆయనను రాజ్యసభకు పంపాలని పట్టుదలగా ఉంది. అయితే ఆలోచించుకునేందుకు తనకు కొంత సమయం ఇవ్వాలని సిద్ధరామయ్య కోరినట్టు పార్టీ వర్గాలు తెలిపాయి. డీకే శివకుమార్‌కు సీఎం పగ్గాలు అప్పగిం చాలని కేంద్ర నాయకత్వం ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకోవడంతో సిద్ధరామయ్య ఎప్పుడు రాజీనామా చేస్తారు? డీకే ఎప్పటిలోగా ప్రమాణస్వీకారం చేస్తారనే అంశాలు ఆసక్తిరకంగా మారాయి. ఇందులో రెండు ఆప్షన్లు ఉన్నట్టు చెబుతున్నారు. ఒక ఆప్షన్ ప్రకారం ఈనెల 28న కానీ 29న కానీ సిద్ధరామయ్య తన రాజీనామా పత్రాన్ని గవర్నర్‌కు అందజేసే అవకాశం ఉంది. అదే జరిగితే ఈవారం చివర్లో 30వ తేదీ డీకే కొత్త సీఎంగా ప్రమాణస్వీకారం చేయవచ్చు. రెండో ఆప్షన్ ప్రకారం సిద్ధరామయ్య పదవి నుంచి తప్పుకునే విషయంలో జాప్యం తలెత్తవచ్చు. అదే జరిగితే జూన్ 18న రాజ్యసభ ఎన్నికలు జరిగిన తర్వాతే సిద్ధరామయ్య రాజీనామా చేయడం, డీకే శివకుమార్ సీఎం పగ్గాలు చేపట్టడం జరుగుతుంది. ఇకపోతే కర్ణాటక నుంచి 4 రాజ్యసభ సీట్లకు ఎన్నికల జరగాల్సి ఉండగా, సంఖ్యా బలం ఆధారంగా 3 సీట్లను కాంగ్రెస్ సునాయాసంగా గెలుచు కుంటుంది. సిద్ధరామయ్యకు ఒక రాజ్యసభ సీటును కాంగ్రెస్ అదిష్ఠానం ఇప్పటికే ఆఫర్ ఇచ్చింది. రెండో సీటులో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే పోటీ చేసే అవకాశం ఉంది. ఖర్గే ప్రస్తుతం కర్ణాటక నుంచి రాజ్యసభ సభ్యుడిగా ఉన్నారు. ఆయన పదవీకాలం త్వరలో ముగియనుంది. కాగా, మూడో రాజ్యసభ సీటు డీకే శివకుమార్ సోదరుడు డీకే సురేశ్‌కు కేటాయించే అవకాశం ఉన్నట్టు పార్టీ వర్గాల సమాచారం. కాగా, కొత్త మంత్రివర్గంలో కనీసం ముగ్గురు డిప్యూటీ సీఎంలు ఉండాలని, తద్వారా 'పవర్ బ్యాలెన్స్'కు వీలుంటుందని సిద్ధరామయ్య వర్గం ఆలోచనగా ఉన్నట్టు తెలుస్తోంది. డీకే శివకుమార్ చేతిలో ప్రస్తుతం ఉన్న కర్ణాటక కాంగ్రెస్ అధ్యక్ష పదవిని కూడా ఆ వర్గం కోరుతున్నట్టు చెబుతున్నారు.

# ప్రధాని మోడీతో తమిళనాడు సీఎం విజయ్ భేటీ

## రాష్ట్ర అభివృద్ధికి సంబంధించి ప్రధానికి సీఎం వినతి

## పలు అంశాలపై ప్రకటన విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వం



**న్యూఢిల్లీ :** తమిళనాడు ముఖ్యమంత్రి సి. జోసెఫ్ విజయ్ ఢిల్లీలో తొలిసారి జరుపుతున్న అధికారిక పర్యటనలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీని సేవతీర్థ్‌లో బుధవారంనాడు కలుసుకున్నారు. ఉభయులూ 25 నిమిషాల సేపు సమావేశమయ్యారు. తమిళనాడు సీఎం విజయ్ బుధవారం ప్రధాని మోదీతో భేటీలో పలు అంశాలు చర్చించారని సమాచారం. తొలుత దిల్లీలోని తమిళనాడు భవన్‌కు చేరుకున్న విజయ్.. అనంతరం ప్రధాని కార్యాలయానికి వెళ్లి మోదీని మర్యాదపూర్వకంగా కలిశారు. సీఎం అయ్యాక ఆయన తొలిసారి ప్రధానితో సమావేశమయ్యారు. దాదాపు 25 నిమిషాలపాటు సాగిన ఈ భేటీలో.. తమిళనాడుకు సంబంధించిన పలు అంశాలపై వారు చర్చించినట్లు తెలుస్తోంది. తమిళనాడుకు కేంద్రం నుంచి రావాల్సిన ఆర్థిక సాయంతో పాటు పలు అంశాలు చర్చించినట్లు తెలుస్తోంది. అనంతరం ఇరువురు నేతలు కలిసిన సందర్భంగా తీసిన ఫొటోలను పీఎంవో 'ఎక్స్' వేదికగా పోస్టు చేసింది. ఇటీవల నెదర్లాండ్స్ పర్యటన సందర్భంగా 'అనైమంగళం' రాగి శాసనాలను తిరిగి భారత్‌కు రప్పించడంలో ప్రధాని మోదీ చేసిన కృషికి సీఎం విజయ్ కృతజ్ఞతలు తెలిపారని పేర్కొంటూ తమిళనాడు ప్రభుత్వం ఓ ప్రకటన విడుదల చేసింది. మేకెదాటు డ్యామ్ వివాదం అంశంపైనా ప్రధానితో చర్చించినట్లు పేర్కొంది. తమిళనాడు మత్స్యకారులను శ్రీలంక నౌకాదళం అరెస్టు చేయడం, వేధించడం వంటి ఘటనలు పెరుగుతుండటంపై సీఎం ఆందోళన వ్యక్తం చేసినట్లు తెలిపింది. ఈ ఏడాదిలోనే 12 అరెస్టులు నమోదయ్యాయని, ప్రస్తుతం 58 మంది మత్స్యకారులు శ్రీలంక నిర్బంధంలో ఉన్నారని ప్రధాని దృష్టికి తీసుకెళ్లినట్లు వెల్లడించింది. మత్స్యకారులను, వారి పడవలను తక్షణమే విడుదల చేయాలని శ్రీలంక ప్రభుత్వాన్ని కోరాల్సిందిగా అభ్యర్థించినట్లు పేర్కొంది. అనంతరం ఆయన నేరుగా తమిళనాడు హౌస్‌కు చేరుకోవడంతో గౌరవ వందనంతో ఆయనకు సాదర స్వాగతం లభించింది. తమిళనాడు సీఎంగా విజయ్ అధికార పగ్గాలు చేపట్టిన తర్వాత ఢిల్లీకి రావడం ఇదే ప్రథమం. విజయ్ తన పర్యటనలో భాగంగా ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, కేంద్ర మంత్రి అమిత్‌షా, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను కూడా కలుసుకోనున్నారు. కాంగ్రెస్ సీనియర్ నేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున్ ఖర్గేలను 10 జన్‌పథ్‌లో కలుసుకోనున్నారు. విజయ్ సమావేశం నేపథ్యంలో జన్‌పథ్ వెలుపల రాహుల్-విజయ్ పోస్టర్లు వెలిసాయి. కాగా, వామపక్షాలు, ఇండియన్ యూనియన్ ముస్లింలీగ్ పార్టీల నేతలు కూడా తమిళనాడు హౌస్‌లో విజయ్‌ను కలుసుకోనున్నారు.

# అనంతుని ఆభరణాలు మాయం

## సంచలనంగా మారిన డీజీపీ నివేదిక

**తిరువనంతపురం :** ప్రసిద్ధ శ్రీ పద్మనాభస్వామి ఆలయంలో బంగారం, వజ్రాల ఆభరణాలు అదృశ్యం కావడం సంచలనం సృష్టిస్తోంది. ఈ విషయాన్ని సాక్షాత్తూ కేరళ డీజీపీ వెల్లడించడంతో ఆలయ భద్రతపై భక్తుల్లో అనేక అనుమానాలు రేకెత్తుతున్నాయి. స్వామివారి ఆభరణాలు కనిపించకుండా పోయాయని కేరళ హోంశాఖ సెక్రటరీకి డీజీపీ సమర్పించిన నివేదిక చర్చనీయాంశమైంది. డీజీపీ నివేదిక ప్రకారం.. ఆలయం నుంచి సుమారు 78 గ్రాముల బంగారు, వజ్రాల ఆభరణాలు అదృశ్యమయ్యాయి. వాటిలో వైరమ్ నామంగా పిలువబడే వజ్రాల ఆభరణం కూడా ఉంది. అధికారిక రికార్డుల ప్రకారం వైరమ్ నామాన్ని మరమ్మతుల కోసం కొన్ని నెలల కిందట ఆలయం నుంచి బయటకు తీసుకెళ్లారు. కానీ, ఆ తర్వాత దానిని తిరిగి తీసుకురాలేదు. అదే విధంగా ఆరు నెలల కిందట ఆలయం నుంచి తీసుకెళ్లిన బంగారు దీపం కూడా కనిపించకుండా పోయింది. దీంతో ప్రస్తుతం ఉన్న భద్రతా ఏర్పాట్లపై డీజీపీ ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే దిద్దుబాటు చర్యలు చేపట్టి భద్రతను పటిష్ఠం చేయాలని హోం శాఖ సెక్రటరీని కోరారు. సందర్భంగా స్వామివారి విలువైన ఆభరణాల నిర్వహణపై డీజీపీ పలు కీలక సూచనలు చేశారు. అన్ని బంగారు, వెండి వస్తువులను సురక్షిత ఖజానాలకు తరలించాలని నివేదికలో పేర్కొన్నారు. సరైన తనిఖీ లేకుండా ఏ వ్యక్తినీ లోపలికి అనుమతించకుండా పటిష్ఠ భద్రతా చర్యలు తీసుకోవాలన్నారు. భక్తుల కానుకలను ప్రత్యేక లాకర్లలో భద్రపరచాలనీ సూచించారు. మరోవైపు స్వామివారి ఆభరణాలు అదృశ్యం కావడంపై భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. శ్రీ పద్మనాభ స్వామివారి శతాబ్దాల నాటి సంపద నిర్వహణలో నిర్లక్ష్యంపై ఆగ్రహిస్తున్నారు.

# పాక్ మధ్యవర్తిత్వమే అసలు సమస్య

## సెనెటర్ లిండ్సే గ్రాహం అనుమానం



**వాషింగ్టన్ :** అమెరికా-ఇరాన్ మధ్య కొనసాగుతున్న చర్చల్లో మధ్యవర్తిత్వం వహిస్తున్న పాకిస్థాన్ పాత్రపై అగ్రరాజ్య సెనెటర్ లిండ్సే గ్రాహం అనుమానం వ్యక్తం చేశారు. పాక్ మధ్యవర్తిత్వమే అసలు సమస్య అని ఆయన వ్యాఖ్యానించారు. ముఖ్యంగా ఇజ్రాయెల్‌తో శత్రుత్వం నేపథ్యంలో పాకిస్థాన్ నిష్పాక్షిక మధ్యవర్తిగా వ్యవహరించలేదని గ్రాహం అభిప్రాయపడ్డారు. ఇరాన్‌తో శాంతి చర్చల్లో పాల్గొంటున్న దేశాలు అబ్రహం ఒప్పందాలపై సంతకాలు చేయాలంటూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇచ్చిన పిలుపుపై పాకిస్థాన్ ఆసక్తి కనబరచలేదు. అబ్రహం ఒప్పందాల్లో చేరేది లేదని పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ తేల్చి చెప్పారు. ఈ నేపథ్యంలో పాక్‌పై గ్రాహం ఆగ్రహం వ్యక్తం చేశారు. 'ఇజ్రాయెల్‌ను వ్యతిరేకించే దేశం మధ్యవర్తిగా వ్యవహరించడం మరింత సమస్యాత్మకం' అని ఆయన వ్యాఖ్యానించారు. ఇజ్రాయెల్‌పై పాకిస్థాన్ సుదీర్ఘ కాలంగా ద్వేషంతో రగిలిపోతోంది. ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా గతంలో పాక్ ఉన్నత స్థాయి అధికారులు చేసిన వ్యాఖ్యలు ఆందోళనకరంగా ఉన్నాయి. అబ్రహం ఒప్పందాలపై సంతకాలు చేయాలని ట్రంప్ ఇచ్చిన పిలుపునకు పాక్ వెంటనే సమాధానం ఇవ్వాలి. పాక్ ఎయిర్‌బేస్‌లో ఇరాన్ సైనిక విమానాలు పార్క్ చేసి ఉన్నట్టు ఇటీవల వచ్చిన వార్తలు అవాస్తవాలని కొట్టిపారెయ్యలేం' అని గ్రాహం పేర్కొన్నారు.

# మహారాష్ట్రలో ఇంట్లోకి దూరిన చిరుత

## చాకచక్యంగా పట్టుకున్న అటవీ సిబ్బంది

**ముంబై :** మహారాష్ట్రలోని అమరావతి నగరంలో జనాలతో రద్దీగా ఉండే రాంపూరి క్యాంప్ ప్రాంతంలోని ఒక ఇంట్లోకి హఠాత్తుగా ఒక చిరుత ప్రవేశించింది. ఆ నివాస ప్రాంతంలో చిరుత సంచరిస్తూ కనిపించడంతో స్థానికులు భయాందోళనలకు గురయ్యారు. సమాచారం అందిన వెంటనే అటవీ శాఖ, పోలీసు సిబ్బంది, అమరావతి మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు తక్షణమే స్పందించారు. రెస్క్యూ టీమ్ రంగంలోకి దిగి భారీ ఆపరేషన్‌ను ప్రారంభించారు. దాదాపు మూడు గంటల పాటు శ్రమించిన అనంతరం ఎట్టకేలకు ఆ చిరుతను సురక్షితంగా బంధించారు. పట్టుబడిన ఆ చిరుతపులి వయస్సు సుమారు తొమ్మిది నుంచి పది నెలల వరకు ఉండవచ్చని రెస్క్యూ బృందం తెలిపింది. ఈ ఘటనపై అమరావతి మేయర్ శ్రీచంద్ తేజ్వానీ స్థానిక నివాసితులతో మాట్లాడారు. ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని ధైర్యం చెప్పారు. అధికారులు సకాలంలో స్పందించి చిరుతను బంధించడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. ప్రస్తుతం దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

# ఎలిమినేటర్‌లో రాజస్థాన్ గెలుపు

## వైభవ్.. థండర్
## 29 బంతుల్లో 97 త్రుటిలో రికార్డు శతకం మిస్
## కూల్చేసిన ఆర్చర్.. సన్‌రైజర్స్ అవుట్

ఏంటా బాదుడు.. ఏమా తెగింపు! బంతి పడిందంటే.. రివ్వున ఎగురుతూ బౌండ్రీ ఆవల పడాల్సిందే!! ప్రపంచ అగ్రశ్రేణి బౌలర్ అయినా.. డోంట్ కేర్ అన్నట్టుగా.. కసిగా విధ్వంసం సృష్టించాడు వండర్ బాయ్ వైభవ్. మ్యాచ్ ముందు మా ప్లాన్లు మాకున్నాయన్న సన్‌రైజర్స్ కెప్టెన్ కమిన్స్‌నైతే.. కనికరం లేకుండా ఉతికి ఆరేశాడు. త్రుటిలో రికార్డు శతకం చేజారినా.. వైభవ్ పరుగుల తుఫాన్‌తో రాజస్థాన్‌కు భారీ స్కోరు అందించాడు. బంతితో ఆర్చర్ నిప్పులు చెరగడంతో.. సన్‌రైజర్స్‌ను నాకౌట్ చేసిన రాజస్థాన్.. క్వాలిఫయర్-2కు దూసుకెళ్లింది.

ముల్లన్‌పూర్: టీనేజ్ సంచలనం వైభవ్ సూర్యవంశీ (29 బంతుల్లో 5 ఫోర్లు, 12 సిక్స్‌లతో 97) విధ్వంసక ఇన్నింగ్స్‌కుతోడు పేసర్ జోఫ్రా ఆర్చర్ (3/58) నిప్పులు చెరగడంతో సన్‌రైజర్స్ హైదరాబాద్‌ను రాజస్థాన్ రాయల్స్ నాకౌట్ చేసింది. బుధవారం ఏకపక్షంగా సాగిన ఎలిమినేటర్ మ్యాచ్‌లో రాజస్థాన్ 47 పరుగులతో గెలిచింది. శుక్రవారం జరిగే ఐపీఎల్ క్వాలిఫయర్-2లో గుజరాత్ టైటాన్స్‌తో రాజస్థాన్ అమీతుమీ తేల్చుకోనుంది. తొలుత రాజస్థాన్ 20 ఓవర్లలో 243/8 స్కోరు చేసింది. ధ్రువ్ జురెల్ (21 బంతుల్లో 5 ఫోర్లు, 3 సిక్స్‌లతో 50) అర్ధ శతకం సాధించాడు. ప్రఫుల్ హింగే 3 వికెట్లు పడగొట్టాడు. ఛేదనలో హైదరాబాద్ 19.2 ఓవర్లలో 196 పరుగులకే కుప్పకూలింది. నితీశ్ కుమార్ (38), సలీల్ అరోరా (35), ఇషాన్ కిషన్ (33) మినహా ఎవరూ చెప్పుకోదగ్గ స్కోర్లు చేయలేదు. జడేజా, సుశాంత్ మిశ్రా, బర్గర్ తలో రెండు వికెట్లు తీశారు. సన్‌రైజర్స్ పనిబట్టిన వైభవ్‌కు 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' అవార్డు లభించింది.

### టాప్ ఢమాల్:

భారీ హిట్టర్లున్న సన్‌రైజర్స్.. ఛేదనలో ఘోరంగా తడబడింది. ప్రత్యర్థి బ్యాటర్లు చెలరేగిన చోట.. పెవిలియన్‌కు క్యూ కట్టింది. ఓపెనర్లు అభిషేక్ శర్మ (0), హెడ్ (17)తోపాటు ఇషాన్‌ను కూడా అవుట్ చేసిన ఆర్చర్.. సన్‌రైజర్స్ బ్యాటింగ్ వెన్నువిరిచాడు. ఇన్నింగ్స్ రెండో బంతికే అభిషేక్ డకౌటైనా.. వన్‌డౌన్‌లో వచ్చిన ఇషాన్ ఎడాపెడా షాట్లతో స్కోరుబోర్డును పరుగులు పెట్టించాడు. అయితే, మూడో ఓవర్‌లో రెండు సిక్స్‌లు, బౌండ్రీతో చెలరేగుతున్న కిషన్‌ను కూడా జోఫ్రా వెనక్కిపంపాడు. స్మరణ్ (1)ను బర్గర్ అవుట్ చేయగా.. ఐదో ఓవర్‌లో హెడ్‌ను ఆర్చర్ బౌల్డ్ చేయడంతో హైదరాబాద్ 57/4తో పీకల్లోతు కష్టాల్లో పడింది. ఆదుకొంటాడనుకొన్న క్లాసెన్ (18)ను యశ్ ఎల్బీగా వెనక్కిపంపాడు. ఈ దశలో నితీశ్, సలీల్ ఐదో వికెట్‌కు 56 పరుగుల భాగస్వామ్యంతో ఆశలు రేపారు. కానీ, నితీశ్‌ను జడేజా.. కమిన్స్ (1)ను సుశాంత్ వెనక్కిపంపడంతో సన్‌రైజన్స్ 139/7తో ఓటమి అంచున నిలిచింది. సలీల్‌ను కూడా జడ్డూ అవుట్ చేయగా.. శివాంగ్ (27) ఓటమి అంతరాన్ని తగ్గించేందుకు యత్నించాడు.

### సిక్సర్ల పిడుగు:

చిచ్చర పిడుగు వైభవ్ ఆకాశమే హద్దుగా చెలరేగగా.. జురెల్ దూకుడు కనబర్చడంతో.. రాజస్థాన్ సవాల్ విసరగలిగే స్కోరు చేసింది. సూర్యవంశీ సిక్సర్ల హోరుతో ఒకదశలో రాజస్థాన్ 300 పరుగులు చేసేలా కనిపించినా.. డెత్ ఓవర్లలో 36 పరుగులే ఇచ్చి 5 వికెట్లు పడగొట్టిన సన్‌రైజర్స్.. ప్రత్యర్థి స్కోరును 250 మార్క్ చేరకుండా అడ్డుకోగలిగింది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన రాజస్థాన్‌కు ఓపెనర్లు జైస్వాల్ (29), వైభవ్ అదిరే ఆరంభాన్నిచ్చారు. వీరిద్దరూ తొలి వికెట్‌కు 49 బంతుల్లో 125 పరుగుల భాగస్వామ్యంతో పటిష్ట పునాది వేశారు. ముఖ్యంగా సూర్యవంశీ పవర్‌ప్లేలో సిక్స్‌లతో హోరెత్తించగా.. జైస్వాల్ అతడికి సహకారం అందించాడు. తొలి రెండు ఓవర్లలో రెండు సిక్స్‌లు బాదిన వైభవ్.. మూడో ఓవర్‌లో కమిన్స్ బౌలింగ్‌లో బౌండ్రీ, హ్యాట్రిక్ సిక్స్‌లతో



మొత్తం 25 పరుగులు పిండుకొన్నాడు. ఆ తర్వాతి ఓవర్‌లో సకీబ్ బౌలింగ్‌లో మరో మూడు సిక్స్‌లు బాదిన సూర్యవంశీ.. కేవలం 16 బంతుల్లో ఫిఫ్టీ పూర్తి చేసుకొన్నాడు. మరోవైపు జైస్వాల్ కూడా రెండు ఫోర్లు సాధించడంతో.. ఆరు ఓవర్లకు రాజస్థాన్ 80/0తో నిలిచింది.

మధ్య ఓవర్లలో వైభవ్ అవుటైనా.. జురెల్ జోరుతో స్కోరు బోర్డు దూసుకెళ్లింది. ఏడో ఓవర్‌లో 6,4 బాదిన సూర్యవంశీ.. ఆ తర్వాతి ఓవర్‌లో ప్రఫుల్ బౌలింగ్‌లో 6,4,4,6,6తో చెలరేగి 29 పరుగులు రాబట్టాడు. కానీ, ఆఖరి బంతికి మరో భారీ షాట్ ఆడే క్రమంలో స్మరణ్‌కు క్యాచివ్వడంతో.. త్రుటిలో రికార్డు శతకాన్ని చేజార్చుకొన్నాడు. జైస్వాల్‌ను శివాంగ్ క్యాచవుట్ చేశాడు. కానీ, కెప్టెన్ పరాగ్ (26) క్రీజులోకి వస్తూనే రెండు సిక్స్‌లతో రెచ్చిపోవడంతో.. 11వ ఓవర్‌లోనే స్కోరు 150 దాటింది. మరో ఎండ్‌లో జురెల్ కూడా కమిన్స్ బౌలింగ్‌లో రెండు ఫోర్లు, సిక్స్‌తో జోరు చూపాడు. అయితే, 14వ ఓవర్‌లో ప్రఫుల్ బౌలింగ్‌లో సిక్స్‌తో ఫిఫ్టీ సాధించిన జురెల్.. ఆ తర్వాతి బంతికి వెనుదిరిగాడు. దీంతో మూడో వికెట్‌కు 55 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. అయితే, చివరి ఓవర్లలో పరాగ్, షనక (5), ఫెరీరా (12), ఆర్చర్ (4), బర్గర్ (1)ను అవుట్ చేసిన సన్‌రైజర్స్.. రాజస్థాన్‌కు కళ్లెం వేసింది.

### స్కోరుబోర్డు

రాజస్థాన్: జైస్వాల్ (సి) అభిషేక్ (బి) శివాంగ్ 29, వైభవ్ సూర్యవంశీ (సి) స్మరణ్ (బి) ప్రఫుల్ 97, జురెల్ (సి) నితీశ్ (బి) ప్రఫుల్ 50, పరాగ్ (సి) క్లాసెన్ (బి) ప్రఫుల్ 26, ఫెరీరా (రనౌట్) 12, షనక (సి) అభిషేక్ (బి) మలింగ 5, జడేజా (నాటౌట్) 12, ఆర్చర్ (సి) అభిషేక్ (బి) నితీశ్ 4, బర్గర్ (రనౌట్) 1, సుశాంత్ (నాటౌట్) 1, ఎక్స్‌ట్రాలు: 6; మొత్తం: 20 ఓవర్లలో 243/8; వికెట్ల పతనం: 1-125, 2-137, 3-192, 4-207, 5-214, 6-234, 7-238, 8-240; బౌలింగ్: కమిన్స్ 4-0-64-0, మలింగ 4-0-40-1, సకీబ్ 4-0-52-0, ప్రఫుల్ హింగే 4-0-54-3, శివాంగ్ 2-0-19-1, నితీశ్ 2-0-12-1.

సన్‌రైజర్స్: అభిషేక్ (సి) జురెల్ (బి) ఆర్చర్ 0, హెడ్ (బి) ఆర్చర్ 17, ఇషాన్ (సి) ఫెరీరా (బి) ఆర్చర్ 33, స్మరణ్ (సి) ఆర్చర్ (బి) బర్గర్ 1, క్లాసెన్ (ఎల్బీ) యశ్‌రాజ్ 18, నితీశ్ (సి) షనక (బి) జడేజా 38, సలీల్ (సి) బర్గర్ (బి) జడేజా 35, కమిన్స్ (సి) ఆర్చర్ (బి) సుశాంత్ మిశ్రా 1, శివాంగ్ (సి) వైభవ్ (బి) సుశాంత్ మిశ్రా 27, మలింగ (సి) ఆర్చర్ (బి) బర్గర్ 5, సకీబ్ (నాటౌట్) 5, ఎక్స్‌ట్రాలు: 16; మొత్తం: 19.2 ఓవర్లలో 196 ఆలౌట్; వికెట్ల పతనం: 1-0, 2-51, 3-52, 4-57, 5-81, 6-137, 7-139, 8-163, 9-187, 10-196; బౌలింగ్: ఆర్చర్ 4-0-58-3, బర్గర్ 3-0-26-2, బ్రిజేశ్ 3-0-31-0, యశ్ రాజ్ 4-0-39-1, సుశాంత్ మిశ్రా 2.2-0-21-2, జడేజా 3-0-21-2.

# రాజా రణధీర్ కన్నుమూత

భారత మాజీ షూటర్, ఒలింపియన్ రణధీర్ సింగ్ (79) కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న రణధీర్ బుధవారం దిల్లీలోని ఆయన నివాసంలో తుదిశ్వాస విడిచారు. రణధీర్ మరణాన్ని నేషనల్ రైఫిల్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా కార్యదర్శి రాజీవ్ భాటియా ధ్రువీకరించారు. భారత క్రీడా రంగంలో రాజా రణధీర్? చెరగని ముద్ర వేశారు. ఆయన మరణంతో క్రీడా లోకం దిగ్భ్రాంత్రికి గురైంది. పంజాబ్‌లోని పాటియాలా రాజ కుటుంబంలో రణధీర్ సింగ్ జన్మించారు. ఆయనకు భార్య వినిత, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. అందులో చిన్న కుమార్తె రాజేశ్వరి కూడా ఒక షూటర్ కావడం విశేషం. అయితే కొంతకాలంగా వృద్ధాప్య సంబంధిత అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆరోగ్య సమస్యల కారణంగానే ఇటీవల ఒలింపిక్ కౌన్సిల్ ఆఫ్ ఆసియా (రాజూ) అధ్యక్ష పదవికి ఆయన రాజీనామా చేశారు. ఇక బుధవారం దిల్లీలోని ఆయన నివాసంలోనే కన్నుమూశారు. రణధీర్ తన కెరీర్‌లో అనేక ప్రధాన మైలురాళ్లు సాధించారు. 1978 ఆసియా క్రీడల్లో ట్రాప్ ఈవెంట్‌లో అగ్రస్థానంలో నిలిచారు. దీంతో భారత్ తరఫున స్వర్ణ పతకం గెలిచిన భారత తొలి షూటర్‌గా రణధీర్ సింగ్ చరిత్ర సృష్టించారు. బ్యాంకాక్ వేదికగా జరిగిన ఈ క్రీడల్లో ట్రాప్ ఈవెంట్‌లో చరిత్రాత్మక స్వర్ణ పతకం గెలిచి దేశానికి గర్వకారణంగా నిలిచారు.ఆ తర్వాత క్రమంగా గొప్ప షూటర్లలో ఒకరిగా ఎదిగారు. ఆయన రికార్డు స్థాయిలో ఐదు ఒలింపిక్ క్రీడల్లో భారత్?కు ప్రాతినిధ్యం వహించారు. ఒలింపిక్ కౌన్సిల్ ఆఫ్ ఆసియాకు రణధీర్ 1991 నుంచి 2015 వరకు సెక్రటరీ జనరల్‌గా సేవలందించారు. ఇక 2024 సెప్టెంబర్‌లో దిల్లీలో జరిగిన ఒలింపిక్ కౌన్సిల్ ఆఫ్ ఆసియా 44వ సర్వసభ్య సమావేశంలో రణధీర్ సింగ్ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. దీంతో అధ్యక్షుడిగా ఎన్నికైన తొలి భారతీయుడిగానూ నిలిచారు. ఈ పదవిలో రణధీర్ 2028 దాకా ఉండాల్సింది. అయితే, ఈ ఏడాది ప్రారంభంలో ఆరోగ్యం క్షీణించడం వల్ల ఆయన పదవికి రాజీనామా చేశారు. రణధీర్ సింగ్ భారత, ఆసియా క్రీడా సంస్థలలో వివిధ పరిపాలనా పదవులను కూడా నిర్వహించారు. ఆయన 1987 నుంచి 2012 వరకు ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్ సెక్రటరీ జనరల్‌గా పనిచేశారు. అదనంగా,



రణధీర్ 2001 నుంచి 2014 వరకు అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ లో సభ్యుడిగా ఉన్నారు. రణధీర్ సింగ్ షూటింగ్ క్రీడల అభివృద్ధికి, ఒలింపిక్ ఉద్యమానికి అమూల్యమైన కృషి చేశారు. రణధీర్ విశిష్ట క్రీడా జీవితంలో 5 ఒలింపిక్ క్రీడలలో పాల్గొనడం, 1978లో బ్యాంకాక్‌లో జరిగిన ఆసియా క్రీడలలో ట్రాప్ ఈవెంట్‌లో స్వర్ణ పతకం సాధించడం వంటివి ఆయన కెరీర్?లో అత్యుత్తమ మైలురాళ్లు.

# సీఎస్కే కోచ్‌గా ఎంఎస్ ధోనీ?

సీఎస్కేను 5 సార్లు ఐపీఎల్ ఛాంపియన్‌గా నిలిపిన లెజెండరీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ భవిష్యత్తుపై ఆ జట్టు సీఈవో కాశీ విశ్వనాథన్ సంచలన ప్రకటన చేశారు. మోకాలి గాయం కారణంగా ఎంఎస్ ధోనీ ఐపీఎల్ 2026 సీజన్లో ఒక్క మ్యాచ్‌లో కూడా స్టేడియంలోకి దిగలేకపోయాడు. దీంతో ధోనీ ఐపీఎల్ కెరీర్ ముగిసిపోయిందనే చర్చలు జోరందుకున్న తరుణంలో కాశీ విశ్వనాథన్ స్పందిస్తూ.. ధోనీ జట్టులో ఏ పాత్రలో ఉండాలనుకున్నా తమకు ఎలాంటి అభ్యంతరం లేదని, అది పూర్తిగా ధోనీ వ్యక్తిగత నిర్ణయంపైనే ఆధారపడి ఉంటుందని స్పష్టం చేశారు.ఓ ప్రత్యేక ఇంటర్వ్యూలో సీఎస్కే సీఈవో కాశీ విశ్వనాథన్ మాట్లాడుతూ.. ధోనీ సీఎస్కే జట్టులోనే శాశ్వతంగా కొనసాగాలని తాము కోరుకుంటున్నట్లు వెల్లడించారు. "ధోనీ సీఎస్కేలో ఏ పాత్రలో ఉన్నా మేము సంతోషిస్తాం. ధోనీ ఆటగాడిగా ఉంటాడా, కోచ్‌గా మారతాడా లేదా మెంటార్‌గా సేవలందిస్తాడా అనేది పూర్తిగా ఆయన ఇష్టం. సీఎస్కేకు సంబంధించిన ఏ నిర్ణయమైనా ధోనీ అభిప్రాయం పైనే ఆధారపడి ఉంటుంది" అని సీఈఓ పేర్కొన్నారు. ధోనీ అధికారికంగా రిటైర్మెంట్ ప్రకటించనప్పటికీ.. వచ్చే సీజన్ నాటికి ఎంఎస్ ధోనీ సీఎస్కే మేనేజ్‌మెంట్‌లో కీలక బాధ్యతలు చేపట్టే అవకాశం ఉందనే ఊహాగానాలకు ఈ కామెంట్స్ మరింత బలాన్ని చేకూర్చాయి.ధోనీ తర్వాత సీఎస్కే సారథ్య బాధ్యతలు చేపట్టిన రుతురాజ్ గైక్వాడ్ కెప్టెన్సీపై వస్తున్న విమర్శలకు కాశీ విశ్వనాథన్ అడ్డుకట్ట వేశారు. "రుతురాజ్ దాదాపు మూడు, నాలుగు ఏళ్ల పాటు ధోనీని చాలా దగ్గరగా గమనించిన తర్వాతే కెప్టెన్సీని అందుకున్నాడు. ఎంఎస్ ధోనీ, కోచ్ స్టీఫెన్ ఫ్లెమింగ్‌లు రుతురాజ్‌ను ఎంతో ప్రశాంతంగా ఉండే కెప్టెన్‌గా తీర్చిదిద్దారు. రాబోయే రోజుల్లో సీఎస్కేలోకి వచ్చే యువ క్రికెటర్లలో కూడా రుతురాజ్ ఇదే నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాడనే పూర్తి నమ్మకం మాకుంది" అని ఆయన వెల్లడించారు.ఈ ఐపీఎల్ 2026 సీజన్‌లో సీఎస్కే ప్రదర్శన అభిమానులను తీవ్రంగా నిరాశపరిచింది. ధోనీ మైదానంలో లేకపోవడం జట్టుపై స్పష్టమైన ప్రభావాన్ని చూపింది. లీగ్ దశలో ఆడిన 14 మ్యాచ్‌లలో సీఎస్కే కేవలం 6 మ్యాచ్‌లలో మాత్రమే విజయం సాధించి, 12 పాయింట్లతో పట్టికలో 8వ స్థానానికి పరిమితమై ప్లేఆఫ్స్ రేసు నుంచి తప్పుకుంది. సీజన్ మధ్యలో జట్టు పుంజుకోవడానికి ప్రయత్నించినప్పటికీ.. అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోవడంతో లీగ్ దశలోనే సీఎస్కే ప్రయాణం ముగిసింది.



# వ్యాపార సామ్రాజ్య అధిపతులే..!?

క్రికెట్ అంటే భారత్‌లో కేవలం ఒక క్రీడ మాత్రమే కాదు. అది ఒక భావోద్వేగం. ఒక మతం. అయితే ఆధునిక కాలంలో క్రికెట్ అనేది కేవలం బ్యాట్, బాల్‌కు పరిమితం కాకుండా ఒక భారీ వ్యాపార సామ్రాజ్యంగా రూపాంతరం చెందింది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఎలైట్ క్రికెటర్లు ఇప్పుడు కేవలం ప్రొఫెషనల్ కాంట్రాక్టుల ద్వారానే కాకుండా, అంతర్జాతీయ బ్రాండ్ ఎండార్స్‌మెంట్‌లు, తెలివైన వాణిజ్య పెట్టుబడుల ద్వారా భారీగా సంపదను ఆర్జిస్తున్నారు. 2026 నాటికి ప్రపంచంలోనే అత్యంత ధనిక క్రికెటర్ల జాబితాను పరిశీలిస్తే, భారతీయ ఆటగాళ్ల ఆధిపత్యం స్పష్టంగా కనిపిస్తోంది. ప్రస్తుతం తరం క్రికెట్ దిగ్గజం విరాట్ కోహ్లీ ఆటతోపాటు స్టైల్ ఐకాన్‌గా ఉన్నారు. దీంతో కోహ్లీ ఒక గ్లోబల్ బ్రాండ్‌గా ఎదిగారు. కోహ్లీ నికర ఆస్తి విలువ దాదాపు వెయ్యికోట్లకుపైగా ఉంది. కోహ్లీ ఆదాయం కేవలం బీసీసీఐ కాంట్రాక్టులు లేదా ఐపీఎల్ పారితోషికాలకే పరిమితం కాలేదు. అతను ప్రీమియం ఫ్యాషన్ లేబుల్స్, ఫిట్‌నెస్ సెంటర్ చైన్‌లు, మిలియన్ డాలర్ల కార్పొరేట్ అడ్వర్టైజింగ్ క్యాంపెయిన్ల ద్వారా భారీ రెవెన్యూ జనరేట్ చేస్తున్నారు. కోహ్లీ కేవలం ఒక ఆటగాడిగానే కాకుండా, ఒక విజయవంతమైన వ్యాపారవేత్తగా తన ముద్రవేస్తున్నారు. భారత్ మాజీ సారథి మహీంద్ర సింగ్ ధోనీ తన ఆదాయ వనరులను వైవిధ్యంగా మార్చుకోవడంలో సిద్ధహస్తుడని నిరూపించుకున్నాడు. ప్రస్తుతం ధోనీ ఆస్తి విలువ కోహ్లీతో సమానంగా వెయ్యి కోట్లు ఉంది. ధోని తన ఆర్థిక పోర్ట్‌ఫోలియోను కేవలం క్రికెట్‌కే పరిమితం చేయలేదు. కమర్షియల్ ఆర్గానిక్ ఫార్మింగ్, ఫిట్‌నెస్ బ్రాండ్లు, బైక్ కలెక్షన్స్, డొమెస్టిక్ లీగ్ కాంట్రాక్టుల ద్వారా తన సంపదను నిరంతరం పెంచుకుంటున్నారు. ధోనీ పక్కా ప్లానింగ్‌తో రిటైర్మెంట్ తర్వాత కూడా ఆర్థికంగా ఎలా బలంగా ఉండాలో ప్రపంచానికి చూపిస్తున్నాడు. క్రికెట్ గాడ్‌గా పిలుచుకునే సచిన్ టెండూల్కర్ అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ తీసుకుని దశాబ్దం దాటినా, సంపాదనలో మాత్రం ఇప్పటికీ అగ్రస్థానంలో కొనసాగుతున్నారు. సచిన్ టెండూల్కర్ నికర ఆస్తుల విలువ సుమారు 1400కోట్లు దాటినట్టు అంచనా. సచిన్ తన కెరీర్ ముగిసిన తర్వాత కూడా హై ప్రొఫైల్ బ్రాండ్ అసోసియేషన్ల ద్వారా తన సంపద పెంచుకుంటున్నారు. కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా, వ్యూహాత్మక వ్యాపార పెట్టుబడులు పెట్టడం ద్వారా తన ఆర్థిక సామ్రాజ్యాన్ని పటిష్టం చేసుకున్నారు. క్రికెట్ ఆడుతున్నప్పుడు ఎంతటి క్రమశిక్షణతో ఉండేవారో,రిటైర్మెంట్ తర్వాత కూడా తన బ్రాండ్ వాల్యూ తగ్గకుండా జాగ్రత్త పడటమే సచిన్ విజయ రహస్యం. ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ రికీ పాంటింగ్ ప్రపంచ ధనిక క్రికెటర్ల జాబితాలో నాల్గో స్థానంలో ఉన్నారు. పాటింగ్ తన కెరీర్ ముగిసిన తర్వాత కూడా క్రికెట్‌తో విడదీయరాని బంధాన్ని కలిగి ఉన్నారు. అంతర్జాతీయ టోర్నమెంట్‌లకు కోచింగ్ కాంట్రాక్టులు, అత్యధిక పారితోషికం లభించే మీడియా కామెంటరీ ద్వారా తన సంపద పెంచుకుంటున్నారు. వెస్టిండీస్ బ్యాటింగ్ దిగ్గజం బ్రియాన్ లారా టాప్ 5 జాబితాలో ఉన్నారు. లారా తన లెజెండరీ హోదాను అద్భుతంగా వాడుకుంటున్నారు. బ్రాడ్ కాస్టింగ్ డీల్స్, ప్రీమియం కమర్షియల్ స్పాన్సర్‌షిప్‌ల ద్వారా డబ్బులు సంపాదిస్తున్నారు. క్రికెట్ ప్రపంచంలో ఈ స్థాయి సంపద చేకూరడానికి ప్రధాన కారణం. గ్లోబలైజేషన్ గతంలో క్రికెటర్లు కేవలం మ్యాచ్ ఫీజులపైనే ఆధారపడే వారు. కానీ ఐపీఎల్ వంటి లీగ్‌లు ఆటగాళ్ల బ్రాండ్ వాల్యూను అమాంతం పెంచేశాయి. సోషల్ మీడియా ద్వారా ఆటగాళ్లు నేరుగా అభిమానులతో కనెక్ట్ అవ్వడం వల్ల బ్రాండ్ ఎండార్స్‌మెంట్లు కోట్లలో వస్తున్నాయి. నేటి క్రికెటర్లు సంపాదించిన డబ్బును స్టార్టప్‌లు, రియల్ ఎస్టేట్, స్టాక్ మార్కెట్‌లలో పెట్టుబడిగా పెడుతున్నారు. ఈ జాబితాలో టాప్ 3లో ఇండియన్ క్రికెటర్లే ఉన్నారు. ఇది భారత్ ఆటగాళ్ల బ్రాండ్ ఇమేజ్‌ను ప్రపంచానికి తెలియజేస్తుంది.

# చిరంజీవి జోక్యంతో 'పర్సంటేజీ' నిర్ణయం వాయిదా.. రెంటల్ విధానంలోనే 'పెద్ది' సినిమా!

మెగాస్టార్ చిరంజీవితో ఎగ్జిబిటర్ల తాజా సమావేశం అనంతరం వివాదం ఓ కొలిక్కి వచ్చింది. తెలంగాణ ఎగ్జిబిటర్లు, నిర్మాతల మధ్య గత కొంతకాలంగా పర్సంటేజీ వివాదం కొనసాగుతోన్న విషయం తెలిసిందే. పెద్ది చిత్రం నుంచి పర్సంటేజీ విధానం అమలు కావాల్సిందేనని ఎగ్జిబిటర్లు డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో చిరంజీవితో తెలంగాణ ఎగ్జిబిటర్లు ఈరోజు సమావేశమయ్యారు. ఆయన జోక్యంతో పర్సంటేజీ విధానం నిర్ణయం వాయిదాపడింది. దీంతో జూన్ 4వ తేదీన విడుదల కానున్న పెద్ది చిత్రంను రెంటల్ విధానంలోనే ప్రదర్శించాలని ఎగ్జిబిటర్లు నిర్ణయించారు. జూన్ 30వ తేదీ తర్వాత విడుదలయ్యే చిత్రాలకు పర్సంటేజీ విధానం వర్తింపజేస్తామని వారు తెలిపారు. తెలంగాణ ఎగ్జిబిటర్లు తీసుకున్న నిర్ణయంపై చిరంజీవి హర్షం వ్యక్తం చేశారు. ఫిల్మ్ ఛాంబర్ కమిటీ నివేదిక మేరకు ముందుకు సాగాలని సూచించారు.





## ఆ ఒత్తిడి ఎప్పుడూ ఉండేది - సమీరా రెడ్డి

తెరపై కనిపించేది కొంత సమయమే అయినా.. తమ అద్భుతమైన నటనతో అందరి దృష్టిని ఆకట్టుకుంటూ ఉంటారు. ఇక సడన్ గా ఇండస్ట్రీ నుంచి దూరమైతే మాత్రం మళ్లీ వీరు ఎప్పుడు రీ ఎంట్రీ ఇస్తారా అని అడిగే అభిమానులు కూడా లేకపోలేదు. అలా కొన్ని సినిమాలలో నటించినా.. తమ అద్భుతమైన నటనతో అందంతో అందరినీ ఆకట్టుకున్న వారిలో సమీరా రెడ్డి కూడా ఒకరు.. తెలుగు, తమిళ్, బెంగాలీ, మలయాళం,కన్నడ, హిందీ చిత్రాలలో నటించి ప్రేక్షకులను ఆకట్టుకున్న ఈమె.. కోలీవుడ్ సినీ ఇండస్ట్రీలో స్టార్ నటిగా స్థిరపడింది. తెలుగులో ఎన్టీఆర్ సరసన నరసింహుడు, అశోక్ వంటి చిత్రాలలో నటించి.. తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకున్న సమీరారెడ్డి.. జై చిరంజీవ సినిమాలో కూడా నటించింది. కెరియర్ పీక్స్ లో ఉండగానే తెలుగు తెరకు దూరమైన ఈమె హిందీలో సినిమాలు చేస్తూ ప్రేక్షకులను అలరిస్తూ వచ్చింది. ఇక 2012లో కృష్ణం వందే జగద్గురుం సినిమాలో స్పెషల్ సాంగ్ చేసి మెప్పించిన సమీరా రెడ్డి.. ఆ తర్వాత మళ్లీ తెలుగు చిత్రాలలో కనిపించలేదు. ఇక తమిళ్ , హిందీ అంటూ సినిమాలు చేస్తూ ఆఖరికి ఇండస్ట్రీ నుండి దూరమైంది. ఇక తర్వాత సడన్ గా కొన్నాళ్ల క్రితం మీడియా ముందుకు వచ్చి గుర్తుపట్టలేనంతగా బరువు పెరిగిపోయి అందరిని ఆశ్చర్యపరిచింది. ఇప్పుడిప్పుడే బరువును తగ్గించుకుంటూ పలు సినిమాలలో అవకాశాలు అందుకుంటూ దూసుకుపోతున్న ఈమె.. తాజాగా ఇన్స్టాగ్రామ్ వేదికగా కొన్ని ఫోటోలు షేర్ చేసి తన అభిప్రాయాలను పంచుకుంది. ఇక అందులో భాగంగానే వైట్ క్రీమ్ కాంబినేషన్ లో పింక్ బ్లూ ఫ్లవర్స్ తో డిజైన్ చేసిన శారీ కట్టుకున్న ఈమె.. దీనికి కాంబినేషన్ లో స్లీవ్ లెస్ పింక్ కలర్ బ్లౌజ్ ధరించి నెటిజన్స్ ను ఆకట్టుకునే ప్రయత్నం చేసింది. అపార్ట్మెంటులో తన ఫ్లాట్ నుంచి చాలా స్టైలిష్ గా ఫోటోలకు ఫోజులిస్తూ షేర్ చేసిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి.




## పెద్ది మూవీ జపాన్‌లో విడుదల లేనట్లే

గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ హీరోగా, దర్శకుడు బుచ్చిబాబు సానా తెరకెక్కించిన పాన్ ఇండియా స్పోర్ట్స్ యాక్షన్ డ్రామా పెద్దిపై భారీ అంచనాలు నెలకొన్నాయి. జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా విడుదలకు సిద్ధమవుతున్న ఈ సినిమా కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే ఈ చిత్రాన్ని ఆసక్తిగా ఎదురుచూస్తున్న జపాన్ అభిమానులకు ఇప్పుడు ఊహించని షాక్ తగిలింది. మొదట్లో చిత్రబృందం పెద్ది సినిమాను భారతదేశంతో పాటు జపాన్‌లో కూడా అదే రోజున విడుదల చేయాలని ప్రణాళికలు సిద్ధం చేసినట్లు సమాచారం. గతంలో ఆర్ఆర్ఆర్ సినిమా జపాన్‌లో భారీ విజయం సాధించడంతో అక్కడ రామ్‌చరణ్‌కు మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ ఏర్పడింది. ఆ సినిమా ద్వారా ఆయన నటనకు జపాన్ ప్రేక్షకుల నుంచి విశేష ఆదరణ లభించింది. దీంతో పెద్ది సినిమాను కూడా జపాన్‌లో ఒకేసారి విడుదల చేస్తే మంచి స్పందన వస్తుందని నిర్మాతలు భావించినట్లు తెలుస్తోంది. జపాన్ అభిమానులు కూడా ఈ వార్తతో ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. అయితే విడుదలకు కొద్ది రోజుల ముందు చిత్రబృందం కీలక నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. కొన్ని అనివార్య కారణాల వల్ల జపాన్‌లో పెద్ది సేమ్ డే రిలీజ్‌ను నిలిపివేసినట్లు తెలుస్తోంది. దీంతో జూన్ 4న సినిమా అక్కడ విడుదల కాన్లటైంది.ఈ వార్తతో జపాన్‌లోని రామ్‌చరణ్ అభిమానులు తీవ్ర నిరాశకు గురైనట్లు తెలుస్తోంది. అలాగే అక్కడ నివసిస్తున్న భారతీయ ప్రేక్షకులు కూడా అసంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం. ఒకవేళ అదే రోజు విడుదల జరిగి ఉంటే అంతర్జాతీయ బాక్సాఫీస్ వద్ద భారీ స్థాయిలో కలెక్షన్లు నమోదు అయ్యే అవకాశముందని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇక పెద్ది చిత్రంలో రామ్‌చరణ్ సరసన జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, శివరాజ్‌కుమార్, జగపతిబాబు, దివ్యేందు శర్మ, బోమన్ ఇరానీ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ చిత్రానికి ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తుండగా, వెంకట సతీష్ కిలారు నిర్మిస్తున్నారు.




## సమ్మర్ హాలిడేస్ టీజర్ విడుదల

ఏ మిడిల్ క్లాస్ బయోపిక్'తో అందరికీ చేరువయ్యాడు నటుడు రోహన్. ఈ సమ్మర్‌లో మరోసారి నవ్వులు పంచేందుకు వచ్చేశాడు. రోహన్, అరుణ్ ప్రధానపాత్రల్లో రానున్న చిత్రం 'సమ్మర్ హాలీడేస్'. శ్రీకర్ నాయన్ తెరకెక్కిస్తున్నారు. జయసుధ, వాసుకీ ఆనంద్, రాజీవ్ కనకాల కీలకపాత్రల్లో నటిస్తున్నారు. తాజాగా ఈ సినిమా టీజర్‌ను చిత్ర బృందం పంచుకుంది.



## ఏ ప్రాంతానికి వెళ్లినా స్థానిక భాషలో మాట్లాడటానికే ప్రయత్నిస్తా: శ్రీలీల

టాలీవుడ్ యంగ్ సెన్సేషన్ శ్రీలీల ఇండస్ట్రీలోకి వచ్చిన అతి తక్కువ సమయంలోనే తన అద్భుతమైన డాన్స్, చలాకీతనంతో యువతలో విపరీతమైన క్రేజ్ సంపాదించుకుంది. ఇటీవల కొన్ని సినిమాలు ఆశించిన స్థాయిలో విజయం సాధించకపోయినప్పటికీ, ఈ అమ్మడికి టాలీవుడ్‌తో పాటు ఇతర పరిశ్రమల్లోనూ వరుస అవకాశాలు క్యూ కడుతున్నాయి. ప్రస్తుతం కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ 'ఐ-55' ప్రాజెక్ట్‌తో పాటు, బాలీవుడ్‌లో కార్తీక్ ఆర్యన్ సరసన 'ఆషికీ-3' చిత్రంలో నటిస్తూ బిజీగా ఉంది. భాషా భేదాలు లేకుండా ఇండియన్ సినిమాలో దూసుకుపోతున్న శ్రీలీల... తాజాగా భాష, సంస్కృతిపై చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. వివిధ చిత్ర పరిశ్రమల్లో పనిచేయడంపై ఆమె మాట్లాడుతూ.. "నేను ప్రతి భాషను ఎంతో గౌరవిస్తాను. ప్రస్తుతం నాలుగు, ఐదు భాషల్లో ప్రాజెక్టులు చేస్తున్నాను. నేను ఏ కొత్త ప్రాంతానికి వెళ్లినా, స్టేజ్ పైన ఉన్నంతసేపూ అక్కడి స్థానిక భాషలోనే మాట్లాడటానికి ప్రయత్నిస్తాను. ఆ ప్రాంత ప్రజలకు, వారి సంస్కృతికి నేను ఇచ్చే కనీస గౌరవం అది" అని స్పష్టం చేసింది. పబ్లిక్ ఈవెంట్స్‌లో స్థానిక భాషలో మాట్లాడటం వల్ల ప్రేక్షకులకు, సెలబ్రిటీలకు మధ్య ఉన్న దూరం తగ్గి, ఒక మంచి అనుబంధం ఏర్పడుతుందని శ్రీలీల అభిప్రాయపడింది. ఇది కేవలం సినిమా పబ్లిసిటీ కోసం చేసే పని కాదని, మనకు గుర్తింపునిచ్చిన ఆయా ప్రాంతాల ఐడెంటిటీని గౌరవించడమేనని తెలిపింది.

# కలిసి పనిచేస్తేనే అభివృద్ధి సాధ్యం: బండి సంజయ్

చొప్పదండి, మే 27: రాజకీయాలకు అతీతంగా కలిసి పనిచేస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందని, ఇందుకు చొప్పదండి నియోజకవర్గమే నిదర్శనమని బండి సంజయ్ కుమార్ అన్నారు. చొప్పదండి మండలం ఆర్నకొండలో రూ.50 కోట్లతో చేపట్టనున్న ఆర్నకొండ--మల్యాల డబుల్ రోడ్డు విస్తరణ పనులకు ఆయన శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మేయర్ కొలగాని శ్రీనివాస్, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ, ఆర్నకొండ నుంచి గోపాల్‌రావుపేట మీదుగా మల్యాల వరకు 35 కిలోమీటర్ల మేర సింగిల్ రోడ్డును డబుల్ లేన్ రోడ్డుగా విస్తరిస్తున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సీఆర్ఐఎఫ్ నిధులతో చేపడుతున్న ఈ పనులు ఏడాదిలోపు పూర్తవుతాయని చెప్పారు. ఈ రోడ్డు వల్ల వ్యవసాయ ఉత్పత్తుల రవాణాకు, అలాగే పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల నుంచి కొండగట్టు ఆలయానికి వచ్చే భక్తులకు ఎంతో ఉపయోగం ఉంటుందని పేర్కొన్నారు. రోడ్డు విస్తరణలో భాగంగా కల్వర్టులు, మైనర్ బ్రిడ్జిల నిర్మాణం కూడా చేపడతామని వెల్లడించారు. గత ఏడు సంవత్సరాల్లో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి రూ.20 వేల కోట్లకుపైగా కేంద్ర నిధులు తీసుకొచ్చామని, అందులో రోడ్ల నిర్మాణానికే రూ.7 వేల కోట్లకు పైగా వెచ్చించినట్లు తెలిపారు. కరీంనగర్--వరంగల్ జాతీయ రహదారి, ఎల్కతుర్తి--సిద్దిపేట హైవే పనులు వేగంగా కొనసాగుతున్నాయని, త్వరలోనే కరీంనగర్--జగిత్యాల రోడ్డు విస్తరణ పనులకు కూడా శ్రీకారం చుడతామని వెల్లడించారు. "ప్రజల అభివృద్ధే నా లక్ష్యం. పార్టీలు, రాజకీయాలకు అతీతంగా అందరం కలిసి కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గాన్ని దేశంలోనే మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుదాం" అని బండి సంజయ్ పిలుపునిచ్చారు.





## బక్రీద్ పండుగకు కట్టుదిట్టమైన బందోబస్తు: సీపీ గౌష్ ఆలం



కరీంనగర్, మే 27: బక్రీద్ పండుగ సందర్భంగా కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో పోలీసులు పటిష్ట భద్రతా చర్యలు చేపట్టారు. పండుగ వేళ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కీలక ప్రాంతాల్లో ముమ్మర వాహన తనిఖీలు (నాఖాబంది) నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా గౌష్ ఆలం క్షేత్రస్థాయిలో పర్యటించి నగరంలో కొనసాగుతున్న వాహన తనిఖీలను స్వయంగా పరిశీలించారు. విధుల్లో ఉన్న పోలీస్ సిబ్బందికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. సీపీ మాట్లాడుతూ, ప్రజలందరూ బక్రీద్ పండుగను ప్రశాంతమైన, సోదరభావ వాతావరణంలో జరుపుకునేలా ముందస్తు భద్రతా చర్యలు చేపట్టామని తెలిపారు. కమిషనరేట్ పరిధిలో భద్రతను మరింత కట్టుదిట్టం చేశామని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ చట్టాన్ని గౌరవిస్తూ శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా వాహనాలు కనిపిస్తే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. పండుగను శాంతియుతంగా నిర్వహించేందుకు ప్రజలు, అన్ని వర్గాల నాయకులు పోలీస్ శాఖకు అండగా నిలవాలని సీపీ గౌష్ ఆలం పిలుపునిచ్చారు.

## ఏడుగురు ఏఎస్సైలకు ఎస్ఐలుగా తాత్కాలిక పదోన్నతులు



కరీంనగర్, మే 27: కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న ఏడుగురు ఏఎస్సై (సివిల్)లకు ఎస్ఐ (సివిల్) హోదాకు తాత్కాలిక పదోన్నతులు కల్పిస్తూ గౌష్ ఆలం ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణ రాష్ట్ర సేవా నియమావళి ప్రకారం జోన్-3 రాజన్న పరిధిలో ఖరారు చేసిన సీనియారిటీ జాబితా ఆధారంగా ఈ పదోన్నతులు కల్పించినట్లు వెల్లడించారు. పదోన్నతి పొందిన అధికారులను కరీంనగర్ కమిషనరేట్, రాజన్న సిరిసిల్ల జిల్లా, సిద్దిపేట కమిషనరేట్ తదితర యూనిట్లకు కేటాయించారు. వారు 15 రోజులలోగా తమకు కేటాయించిన విధి స్థానాల్లో చేరాలని సీపీ ఆదేశించారు. కొత్తపల్లి పీఎస్‌కు చెందిన మొగురం సుధాకర్, కరీంనగర్-3 టౌన్ పీఎస్‌కు చెందిన మురహరి యాదగిరి, చిగురుమామిడి పీఎస్‌కు చెందిన వీర తిరుపతిలకు ఎస్ఐలుగా పదోన్నతులు లభించగా, వీరిని కరీంనగర్ కమిషనరేట్ పరిధిలోనే కొనసాగించారు. కరీంనగర్-1 టౌన్ పీఎస్ ఏఎస్సై మహమ్మద్ నజీముద్దీన్, కరీంనగర్-3 టౌన్ పీఎస్ ఏఎస్సై సయ్యద్ అబ్దుల్ రజాక్, గంగాధర పీఎస్ ఏఎస్సై మొగిలి మల్లేశంలను రాజన్న సిరిసిల్ల జిల్లాకు కేటాయించారు. ఇంటెలిజెన్స్-సిద్దిపేటలో పనిచేస్తున్న ఎండి ఇర్షాద్‌ను కరీంనగర్ కమిషనరేట్‌కు బదిలీ చేయగా, కేశవపట్నం పీఎస్ ఏఎస్సై సయ్యద్ పాషాకు సిద్దిపేట కమిషనరేట్‌లో పోస్టింగ్ ఇచ్చారు. పదోన్నతి పొందిన అధికారులు బుధవారం కమీషనరేట్ కార్యాలయంలో సీపీ గౌష్ ఆలంను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సీపీ వారికి అభినందనలు తెలియజేస్తూ, నూతన బాధ్యతల్లో మరింత సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు.

## 26వ డివిజన్‌లో ఇందిరమ్మ చీరల పంపిణీ



కరీంనగర్: ప్రజాపాలన - ప్రగతి నివేదిక కార్యక్రమంలో భాగంగా కరీంనగర్ నగరంలోని 26వ డివిజన్ సుభాష్ నగర్‌లో "రేవంత్ అన్న కానుక -- ఇందిరమ్మ చీరల పంపిణీ" కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. స్థానిక కార్పొరేటర్ వైద్యుల అంజన్ కుమార్ ఆధ్వర్యంలో టీఎన్ఆర్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అంజన్ కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం మహిళా సాధికారతకు ప్రాధాన్యం ఇస్తోందన్నారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి వడ్డీ లేని రుణాలు, మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ బంకులు, బస్సులు, పెద్ద దుకాణాల నిర్వహణ వంటి కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లు, వడ్డీ లేని రుణాలు వంటి పథకాల ద్వారా ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరుతోందన్నారు. మహిళా అభ్యున్నతే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ వైద్యుల శ్రీదేవి, కో-ఆప్షన్ సభ్యురాలు చిగురి వెంకటమ్మ, మహిళా సంఘాల ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, మహిళలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వడ్ల కొనుగోలుపై రాష్ట్ర ప్రభుత్వంపై బండి సంజయ్ విమర్శలు

కరీంనగర్: వడ్ల కొనుగోలుకు అవసరమైన మొత్తం నిధులను కేంద్రమే అందిస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందని బండి సంజయ్ కుమార్ విమర్శించారు. వడ్ల కొనుగోలు చేయడం చేతకాకపోతే అదే విషయాన్ని కేంద్రానికి లేఖ ద్వారా తెలియజేయాలని సూచించారు. కరీంనగర్‌లోని బొమ్మకల్ ఐకేపీ కేంద్రాన్ని సందర్శించిన ఆయన, వర్షాలకు తడిసిన ధాన్యాన్ని పరిశీలించి రైతులతో మాట్లాడారు. నెల రోజులుగా వడ్లు కొనుగోలు చేయకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఈ సందర్భంగా రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. తాలు, తరుగు పేరుతో కోతలు విధిస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే కొనుగోలు కేంద్రాల్లో వడ్లు పేరుకుపోయాయని ఆరోపించారు. రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యం అకాల వర్షాలకు తడిసిపోతున్నా ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. మంత్రులు, ముఖ్యమంత్రి ధాన్యం కొనుగోలు అంశంపై భిన్న ప్రకటనలు చేయడం వల్ల ప్రభుత్వంలో సమన్వయం లేదని విమర్శించారు. ఈ నెలాఖరులోగా వడ్ల కొనుగోలు పూర్తి చేస్తామని ప్రభుత్వం చెబుతోందని, అది సాధ్యమైతే తాను దేనికైనా సిద్ధమని సవాల్ విసిరారు. తడిసిన ధాన్యంపై తాలు, తరుగు, తేమ పేరుతో కోతలు విధించకుండా కనీస మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. సన్న, దొడ్డు తేడా లేకుండా అన్ని రకాల వడ్లకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇవ్వాలని కోరారు. అలాగే బాల్క సుమన్ చేసిన విధ్వంసకర వ్యాఖ్యలను ఖండించిన బండి సంజయ్, ప్రజాస్వామ్యంలో దాడులు, విధ్వంసాలకు స్థానం లేదన్నారు. సింగరేణి కార్యాలయాలు ధ్వంసం చేయాలని పిలుపునివ్వడం దుర్మార్గమని పేర్కొన్నారు.



## వరంగల్ అభివృద్ధిని అడ్డుకున్న కాంగ్రెస్, బీఆర్ఎస్: బండి సంజయ్




వరంగల్: వరంగల్ నగర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం భారీగా నిధులు కేటాయించినప్పటికీ, గత బీఆర్ఎస్ మరియు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల నగరం ఆశించిన స్థాయిలో అభివృద్ధి చెందలేదని బండి సంజయ్ కుమార్ ఆరోపించారు. కేంద్ర నిధుల దుర్వినియోగంపై ప్రజల్లో అవగాహన కల్పిస్తూ ఉద్యమాలు చేపట్టాలని బీజేపీ శ్రేణులకు పిలుపునిచ్చారు. వరంగల్ శివారులోని వాగ్దేవి ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన "పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహాభియాన్" ముగింపు సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలోని ఇతర కార్పొరేషన్ల కంటే వరంగల్‌కే అధికంగా కేంద్ర నిధులు వచ్చాయని పేర్కొన్నారు. స్మార్ట్ సిటీ, అమృత్ పథకాలు, అర్బన్ ఛాలెంజ్ ఫండ్, కోచ్ ఫ్యాక్టరీ, మెగా టెక్స్‌టైల్ పార్క్, జాతీయ రహదారుల వంటి అనేక ప్రాజెక్టులకు కేంద్రం భారీగా నిధులు మంజూరు చేసిందన్నారు. అయితే ఆ నిధులను సక్రమంగా వినియోగించకపోవడంతో వరంగల్ అభివృద్ధి వెనుకబడిందని విమర్శించారు. హంటర్ రోడ్ వరద సమస్య, రాంపూర్ డంపింగ్ యార్డ్ సమస్య, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీ ఆలస్యం వంటి అంశాల్లో ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఆరోపించారు. మహిళలు, రైతుల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర అసంతృప్తి నెలకొందన్నారు. రాబోయే హన్మకొండ కార్పొరేషన్ ఎన్నికల్లో బీజేపీ గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేసిన ఆయన, కేంద్రం ఇచ్చిన నిధులు -- రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు సూచించారు.

# తెలంగాణ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించాలి: కలెక్టర్ చిత్రా మిశ్రా




కరీంనగర్: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను అన్ని శాఖల సమన్వయంతో ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. జూన్ 2న జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగే కార్యక్రమాలకు సంబంధించి పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. బుధవారం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా స్థాయి అధికారులతో నిర్వహించిన సమన్వయ సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. వేడుకలకు హాజరయ్యే ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలకు తగిన సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. సీటింగ్ ఏర్పాట్లు, ప్రోటోకాల్ నిర్వహణ, భద్రతా చర్యలు అన్నీ సమర్థవంతంగా ఉండాలని ఆదేశించారు. ప్రజాపాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఆవిర్భావ వేడుకల్లో ప్రతిబింబించేలా ప్రత్యేక ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఫైర్ శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ, మెప్మా, విద్యాశాఖ, వ్యవసాయ శాఖ, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో థీమ్ ఆధారిత స్టాల్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని, మండలాలు, గ్రామ స్థాయిలో కూడా వేడుకలను ఘనంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు.

మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీలు, రుణాలు, ఆస్తుల పంపిణీ వంటి కార్యక్రమాలను కూడా వేడుకల్లో భాగంగా చేపట్టాలని పేర్కొన్నారు. సమావేశంలో అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ మహేశ్వర్, డీసీపీ వెంకటరమణతో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## మహిళల రక్షణకు చట్టాలపై అవగాహన అవసరం: కలెక్టర్ చిత్రా మిశ్రా



కరీంనగర్: ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా మహిళా వారోత్సవాల సందర్భంగా మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళా ఉద్యోగుల కోసం పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపుల నివారణ చట్టంపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ మహిళా ఉద్యోగుల భద్రత, రక్షణ కోసం ఈ చట్టం ఎంతో ఉపయోగకరమని తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో అంతర్గత కమిటీలను ఏర్పాటు చేసి ప్రతి మూడు నెలలకు ఒకసారి నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. మండల స్థాయిలో కూడా మరిన్ని అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అనంతరం జిల్లా సంక్షేమ అధికారి ఎం. సరస్వతి చిత్ర ప్రదర్శన ద్వారా చట్టంపై సవివరంగా అవగాహన కల్పించారు. కార్యాలయాల్లో మహిళలు వేధింపులకు గురైతే భయపడకుండా ఫిర్యాదు చేయాలని సూచించారు. ఫిర్యాదుల స్వీకరణ, విచారణ విధానం, కమిటీల బాధ్యతల గురించి వివరించారు. పది మందికి తక్కువ ఉద్యోగులు ఉన్న కార్యాలయాల్లో పనిచేసే మహిళలు స్థానిక ఫిర్యాదుల కమిటీ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. మండలాల్లో మండల అభివృద్ధి అధికారులు, పట్టణ ప్రాంతాల్లో మున్సిపల్ కమిషనర్లు నోడల్ అధికారులుగా పనిచేస్తారని పేర్కొన్నారు. మహిళలు అంతర్జాలం ద్వారా ఫిర్యాదులు నమోదు చేసుకునే సదుపాయం గురించి కూడా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కార్మిక శాఖ అధికారులు, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు, వైద్యాధికారులు, వివిధ కార్యాలయాల మహిళా ఉద్యోగులు మరియు మహిళా కార్మికులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి: కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్: ధాన్యం కొనుగోలు ప్రక్రియను సత్వరమే పూర్తి చేసి, కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. బుధవారం రాత్రి రామడుగు మండలం వన్నారం గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. కొనుగోలు ప్రక్రియ పురోగతిని సమీక్షిస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. మంగళవారం రాత్రి కురిసిన వర్షాల నేపథ్యంలో ధాన్యం తడిసిందా, నష్టం జరిగిందా అనే విషయాలను రైతులను అడిగి తెలుసుకున్నారు. టార్పాలిన్లు అందుబాటులో ఉన్నాయా, కేంద్రంలో ఎలాంటి సమస్యలు ఉన్నాయా అని కూడా ఆరా తీశారు. ధాన్యం తడవలేదని, ప్రస్తుతం ఎలాంటి ఇబ్బందులు లేవని రైతులు కలెక్టర్‌కు తెలిపారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఆలస్యం చేయకుండా వెంటనే మిల్లులకు తరలించాలని నిర్వాహకులకు కలెక్టర్ సూచించారు. రైతులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ ఆర్డీవో మహేశ్వర్, తహసీల్దార్ రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.




## ధాన్యం కొనుగోళ్లపై తప్పుడు ప్రచారాలు నమ్మొద్దు: ఎమ్మెల్యే కవ్వంపల్లి



**కరీంనగర్:** ధాన్యం కొనుగోళ్ల విషయంలో రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని, ప్రతిపక్షాలు చేస్తున్న తప్పుడు ప్రచారాలను నమ్మొద్దని డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. కరీంనగర్ నగర పాలక సంస్థ 7వ డివిజన్ పరిధిలోని సదాశివపల్లి గ్రామంలో మహిళా సంఘాల సభ్యులకు చీరలు, గ్రామానికి చెందిన ఏడుగురికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిపక్షాలు రాజకీయ ప్రయోజనాల కోసం రైతుల్లో అయోమయం సృష్టించే ప్రయత్నం చేస్తున్నాయని విమర్శించారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రైతాంగాన్ని పట్టించుకోలేదని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం చిత్తశుద్ధితో పనిచేస్తోందన్నారు. రైతు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, కొనుగోళ్లపై అపోహలు పెట్టుకోవద్దని సూచించారు. రైతులకు సరైన ధర లభించేలా కొనుగోలు కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎక్కడైనా సమస్యలు ఉంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని రైతులను కోరారు. రైతుల శ్రమ వృథా కాకుండా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని పేర్కొంటూ, ప్రజా ప్రభుత్వంపై విమర్శలు చేయడం కంటే అభివృద్ధికి సహకరించాలని ప్రతిపక్షాలకు సూచించారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, ఉప కమిషనర్ వేణుమాధవ్, కార్పొరేటర్ ఆకుల నందిని, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇరుకుల్లా గ్రామంలో సీసీ రోడ్డును ప్రారంభించిన బండి సంజయ్



కరీంనగర్: కరీంనగర్ రూరల్ మండలంలోని ఇరుకుల్లా గ్రామంలో రూ.20 లక్షల నిధులతో నిర్మించిన సీసీ రోడ్డును బండి సంజయ్ కుమార్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ కురుమ సంఘ పెద్దలు బీరప్ప అభివృద్ధికి మరిన్ని నిధులు కేటాయించాలని మంత్రిని కోరగా, అవసరమైన నిధులు మంజూరు చేసేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామ అభివృద్ధికి నిధులు కేటాయించి అండగా నిలుస్తున్న కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు గ్రామ ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి జగన్మోహన్ రెడ్డి, గ్రామ కార్యదర్శి అభినవ్, సర్పంచ్ రమేష్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షుడు మాడిశెట్టి సంతోష్ కుమార్ గౌడ్, ఉపసర్పంచ్ రాకేష్, గ్రామ వార్డు సభ్యులు, బీజేపీ నాయకులు, కురుమ సంఘ పెద్దలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## దేశంలోని పలు రాష్ట్రాలకు చెందిన సంప్రదాయ బియ్యం వెరైటీలు ఇవే.. ఎంతో రుచికరం, ఆరోగ్యకరం..



భారతీయుల ఆహార సంస్కృతిలో బియ్యానికి ప్రత్యేక స్థానం ఉంది. బియ్యంతో వండిన అన్నాన్ని చాలా మంది ఆహారంగా తీసుకుంటూ ఉంటారు. అయితే ప్రస్తుతం ఎక్కువమంది బాస్మతి లేదా పాలిష్ చేసిన తెల్ల బియ్యాన్నే ప్రధానంగా ఉపయోగిస్తున్నారు. కానీ శతాబ్దాల క్రితమే దేశంలోని వివిధ రాష్ట్రాల్లో వేల సంఖ్యలో స్వదేశీ బియ్యం రకాలు సాగు చేయబడేవి. వీటిలో కొన్ని సహజ సువాసనతో, మరికొన్ని ఎరుపు లేదా నలుపు రంగులతో ప్రత్యేకతను సంపాదించాయి. రుచులు, వాసనలు, పోషక విలువలు ఒక్కో రకానికి ఒక్కో విధంగా ఉండటం వీటి ప్రత్యేకత. వివిధ రాష్ట్రాల్లో పండే స్వదేశీ బియ్యం రకాల గురించి నిపుణులు వివరిస్తున్నారు. అస్సాంలో ప్రసిద్ధి చెందిన జోహా బియ్యం చిన్నగా, గుండ్రంగా ఉండే గింజలతో ప్రత్యేక గుర్తింపు పొందింది. ఇది ఉడుకుతున్నప్పుడు ఇళ్లంతా తీయని పూల వాసనలా పరిమళిస్తుంది. వండిన తర్వాత మెత్తగా ఉండే ఈ బియ్యం అతుక్కుపోకుండా ఉంటుంది. పులావ్, పండుగల భోజనాలు, ఖీర్ వంటి తీపి వంటకాల్లో దీనిని విరివిగా ఉపయోగిస్తారు. అస్సాంలో శతాబ్దాలుగా సాగు చేస్తున్న ఈ బియ్యానికి జీఐ ట్యాగ్ కూడా లభించింది.

### పశ్చిమ బెంగాల్, మణిపూర్..

పశ్చిమ బెంగాల్‌కు చెందిన గోబిందోభోగ్ బియ్యం అక్కడి సంప్రదాయాలతో ముడిపడి ఉంది. చిన్న తెల్లని గింజలతో ఉండే ఈ బియ్యం వెన్నలాంటి మృదువైన వాసనను ఇస్తుంది. ఖిచిడి, పాయేష్, పులావ్ వంటి బెంగాలీ వంటకాల్లో దీన్ని ప్రధానంగా ఉపయోగిస్తారు. ముఖ్యంగా దుర్గాపూజ సమయంలో ఈ బియ్యం లేకుండా సంప్రదాయ వంటలు పూర్తి కావని భావిస్తారు. 2017లో ఈ బియ్యానికి జీఐ గుర్తింపు లభించింది. అలాగే మణిపూర్‌కు చెందిన చక్-హావో అనే నల్ల బియ్యం దేశంలో అత్యంత ప్రత్యేకమైన రకాలలో ఒకటి. వండకముందు నల్లగా కనిపించే గింజలు ఉడికిన తర్వాత గాఢ ఊదా రంగులోకి మారుతాయి. కొద్దిగా తీయని, నట్స్ రుచిని కలిగిన ఈ బియ్యం పురాతన కాలంలో రాజవంశీయులకే పరిమితమై ఉండేదని చెబుతారు. చక్-హావో ఖీర్ ఈ బియ్యంతో చేసే ప్రసిద్ధ వంటకం. యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉండటంతో ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టేవారు కూడా దీనిని ఇష్టపడుతున్నారు.

### తమిళనాడు, ఉత్తర ప్రదేశ్..

తమిళనాడులో ప్రసిద్ధి చెందిన మప్పిళ్లై సంబా ఎర్ర బియ్యం వెనుక ఆసక్తికరమైన చరిత్ర ఉంది. వరుడి బియ్యం అని అర్థమయ్యే ఈ రకం శక్తి, స్టామినా పెంచుతుందని నమ్మకం. గట్టిగా ఉండే ఈ బియ్యాన్ని దోశలు, ఇడ్లీలు, గంజి వంటి సంప్రదాయ వంటల్లో ఉపయోగిస్తారు. ఒకప్పుడు కనుమరుగవుతున్న ఈ రకం ఇప్పుడు ఆరోగ్యకరమైన ధాన్యాలపై పెరుగుతున్న ఆసక్తితో మళ్లీ ప్రాచుర్యం పొందుతోంది. ఉత్తరప్రదేశ్‌కు చెందిన కాలానమక్ బియ్యానికి బౌద్ధకాలం నాటి చరిత్ర ఉందని చెబుతారు. దీని పేరుకు కారణం గింజలపై ఉండే నలుపు రంగు పొట్టు. ఉడికినప్పుడు పాప్‌కార్న్ వాసనలా ప్రత్యేకమైన పరిమళం వస్తుంది. కొద్దిగా తీపి రుచితో ఉండే ఈ బియ్యం పులావ్ వంటి వంటకాలకు ఎంతో అనుకూలంగా ఉంటుంది. సాగు తగ్గిపోవడంతో అంతరించిపోతున్న ఈ రకానికి ప్రభుత్వం జీఐ ట్యాగ్ ఇచ్చి ప్రోత్సాహం కల్పించింది.

### కేరళ, మహారాష్ట్ర..

కేరళలోని నజావర బియ్యం ఆయుర్వేదంలో ప్రత్యేక స్థానం సంపాదించింది. ఎర్రని గింజలతో ఉండే ఈ బియ్యం సాధారణ బియ్యంతో పోలిస్తే కొద్దిగా చేదు, మట్టి వాసన కలిగిన రుచిని ఇస్తుంది. ఆరోగ్య ప్రయోజనాల కోసం దీన్ని ఆయుర్వేద గంజి, ప్రత్యేక ఆహారాల్లో ఉపయోగిస్తారు. మధుమేహం, ఎముకల బలహీనత వంటి సమస్యల్లో ఇది ఉపయోగకరమని భావిస్తారు. మహారాష్ట్రకు చెందిన అంబెమోహర్ బియ్యం మామిడి పూల పరిమళాన్ని సూచిస్తుంది. వండినప్పుడు వచ్చే సువాసన మామిడి పూల వాసనను తలపిస్తుంది. మసాలే భాత్ వంటి మహారాష్ట్ర సంప్రదాయ వంటల్లో దీనిని ఎక్కువగా ఉపయోగిస్తారు. జీఐ ట్యాగ్ పొందిన ఈ బియ్యం అక్కడి ప్రజలకు ఎంతో ప్రీతిపాత్రమైనది. తమిళనాడులో ప్రసిద్ధి చెందిన కావుని బియ్యం కూడా ఒకప్పుడు రాజ కుటుంబాలకు మాత్రమే పరిమితమై ఉండేదని చెబుతారు. నల్లని రంగు, తీయని నట్స్ రుచి, నమిలే గుణం దీనికి ప్రత్యేకత. బెల్లం, కొబ్బరితో చేసే కావుని అరిసి స్వీట్ అనే తీపి వంటకం ఎంతో ప్రసిద్ధి చెందింది. సాధారణ బియ్యంలా తేలికగా కాకుండా గట్టిగా ఉండే ఈ బియ్యం ప్రత్యేక అనుభూతిని ఇస్తుంది. దేశంలోని ఈ స్వదేశీ బియ్యం రకాలు కేవలం ఆహారం మాత్రమే కాదు, ప్రాంతీయ సంస్కృతి, సంప్రదాయం, ఆరోగ్య జ్ఞానానికి కూడా ప్రతీకలుగా నిలుస్తున్నాయి.

EDITED, PRINTED PUBLISHED AND OWNED BY YAMSANI SHIVA KUMAR, PRINTED AT SRI BALAJI PRINTING PRESS, H.NO : 4-4-85, KARIMNAGAR-504001 DISTRICT TELANGANA PUBLISHED AT H.NO:6-2-7A, HANMANWADA, JAGITYAL, VIL & MDL.DIST.KARIMNAGAR 506327 EDITOR : YAMSANI SHIVA KUMAR RNI NO: TELTEL/2014/55206, CELL NO: 79-89867251 Email: janathadaily@gmail.com